ప్రజాశక్తి

శనివారం 17 జూన్ 2023 | 8 పేజీలు

ప్రకాశం | బాపట్ల

మాట్లాడుతున్న కలెక్టర్ రంజిత్‌బాషా

బ్లాక్‌స్పాట్స్ గుర్తించినా..

ప్రమాదాలు నివారించలేరా.?

- మృతుల సంఖ్య పెరుగుతున్నా.. చలనం ఉండదా?
- రహదారులపై ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలి
- కలెక్టర్ రంజిత్‌బాషా

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

రహదారులపై ప్రమాదాలు జరగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పి.రంజిత్‌బాషా ఆదేశించారు. బాపట్ల జిల్లాలో బ్లాక్ స్పాట్స్ గుర్తించినప్పటికీ ఆ ప్రాంతాలలో ప్రమాదాలు నివారించలేకపోవడం ఏమిటని ప్రశ్నించారు. జిల్లా స్థాయి రహదారి భద్రత కమిటీ సమావేశం శుక్రవారం స్థానిక స్పందన సమావేశ మందిరంలో జరిగింది. కలెక్టర్ మాట్లాడుతూ గడిచిన మే నెలలో జిల్లా వ్యాప్తంగా రహదారులపై జరిగిన ప్రమాదాలలో 30 మంది మృతి చెందడం బాధాకరమన్నారు. ప్రమాదాలలో మృతుల సంఖ్య పెరుగుతుంటే అధికారులకు చలనం ఉండదా.? అంటూ నిలదీశారు. బ్లాక్ స్పాట్స్ వద్ద యుద్ధ ప్రాతిపదికన హెచ్చరిక బోర్డులు ఏర్పాటుచేయాలన్నారు. ఆ ప్రాంతాలలో వాహనాల వేగ నియంత్రణకు చర్యలు తీసుకోవాలన్నారు. బారికేడ్లు, స్పీడ్ బ్రేకర్లు వంటివి ఏర్పాటుచేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమాన్ని జిల్లాలో మరింత విస్తతం చేయాలన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ కింద జిల్లావ్యాప్తంగా జనవరి నుండి మే వరకు 242 కేసులు నమోదయ్యాయని రూ.8.27 లక్షల జరిమానాలు విధించామన్నారు. 15 సంవత్సరాల కాల పరిమితి ముగిసిన ప్రభుత్వ వాహనాలను రహదారులపై అనుమతించరాదని కలెక్టర్ ఆదేశించారు. రహదారి ప్రమాదాలలో క్షతగాత్రులకు తక్షణమే వైద్యం అందించడానికి బాపట్ల జిల్లాలో ట్రామా కేర్ ▶ 2లో

పగబట్టి..తగలబెట్టారు.!

- బాలుడిపై పెట్రోల్ పోసి.. దారుణ హత్య
- తన సోదరిని వేధించొద్దన్నందుకు ఆకతాయిల కిరాతకం

అమర్నాథ్ (ఫైల్)

ప్రజాశక్తి-చెరుకుపల్లి

తన సోదరి వేధించొద్దని పాము వెంకటేశ్వరరెడ్డిని అమర్నాథ్ రెండు నెలల క్రితం వారించాడు. తనని ప్రశ్నించినందుకు 'పాము' వెంకటేశ్వరరెడ్డి అమర్నాథ్‌పై పగబట్టాడు. రెండు నెలల క్రితమే అతడిపై దాడి చేశాడు. అంతటితో ఆగలేదు. తనకు అడ్డొస్తున్నాడని అమర్నాథ్‌ను అంతమొందించాలని అనుకున్నాడు. మరో ముగ్గురు యువకులను తీసుకొచ్చి.. ట్యూషన్‌కు వెళుతున్న అమర్నాథ్‌ను వెంటాడాడు. పెట్రోల్ పోసి.. నిప్పంటించి.. కిరాతకంగా హత్య చేశాడు. చెరుకుపల్లి మండల పరిధిలోని రాజోలులో శుక్రవారం ఉదయం ఈ దారుణం జరిగింది.

చెరుకుపల్లి మండలం, ఆళ్లవారిపాలెం పంచాయతీ పరిధిలోని ఉప్పాలవారిపాలెం గ్రామానికి చెందిన ఉప్పాల అమర్నాథ్(15) గ్రామ సమీపంలోని రాజోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదోతరగతి చదువుతున్నాడు. అమర్నాథ్ అక్క చెరుకుపల్లిలోని ఓ కళాశాలలో ఇంటర్ చదువుతోంది. అమర్నాథ్ సోదరిని రాజోలు గ్రామానికి చెందిన పాము వెంకటేశ్వరరెడ్డి వెంటపడేవాడు. నిత్యం ఆమెను వేధించేవాడు. దీనిపై అమర్నాథ్ రెండు నెల క్రితమే వెంకటేశ్వరరెడ్డిని హెచ్చరించాడు. దీంతో అమర్నాథ్‌పై వెంకటేశ్వరరెడ్డి ఒకసారి దాడి కూడా చేశాడు. వెంకటేశ్వరరెడ్డి వల్ల తనకు ఇబ్బందిగా ఉందని కుటుంబ సభ్యులకు, బంధువులకు అమర్నాథ్ చెప్పాడు. వెంకటేశ్వరరెడ్డితో మాట్లాడదామని కుటుంబ సభ్యులు చెప్పారు. ఈ క్రమంలో ఎప్పటిలాగే అమర్నాథ్ ఉదయం ఉప్పాలవారిపాలెం నుంచి సైకిల్‌పై రాజోలులోని పదో తరగతి ట్యూషన్‌కి వెళుతున్నాడు. ముందస్తు ప్లాన్ ప్రకారం దారి కాసిన వెంకటేశ్వరరెడ్డి మరో ముగ్గురు యువకులతో కలిసి గ్రామ సరిహద్దులలో అమర్నాథ్‌ను వెంబడించారు. సమీపంలోని పొలాల్లోకి తీసుకువెళ్లి విచక్షణారహితంగా దాడి చేశారు. అనంతరం చేతులు, కాళ్లు కట్టివేసి పెట్రోల్ పోసి నిప్పంటించారు. తీవ్ర గాయాల పాలైన దాసరి అమర్నాథ్‌ను సమీపంలోని పలువురు చూసి వెంటనే అమర్నాథ్ కుటుంబసభ్యులకు తెలిపారు. కుటుంబసభ్యులు వెంటనే వచ్చి.. అమర్నాథ్‌ను చెరుకుపల్లిలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. మెరుగైన చికిత్స నిమిత్తం అంబులెన్స్‌లో గుంటూరు తరలిస్తున్నారు. స్థానికులు తీసిన వీడియోలో అమర్నాథ్ మాట్లాడుతూ వెంకటేశ్వరరెడ్డి, మరో ముగ్గురు తనపై దాడి చేసి.. నిప్పంటించారని చెప్పాడు. అమర్నాథ్‌ను గుంటూరు ఆసుపత్రికి తరలించారు. అక్కడ పరిస్థితి విషమించడంతో మృతిచెందాడు. అమర్నాథ్ తండ్రి ఇతని చిన్నప్పుడే అనారోగ్యంతో చనిపోయాడు. మతుని తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై కేవీ కొండారెడ్డి తెలిపారు. విద్యార్థి హత్య నేపథ్యంలో గ్రామంలో భారీగా పోలీస్ పికెట్ ఏర్పాటు చేశారు. హత్య జరిగిన ప్రదేశాన్ని బాపట్ల అడిషనల్ ఎస్పీ పి.మహేష్, రేపల్లె డిఎస్పి మురళీకృష్ణ, రేపల్లె రూరల్ సీఐ ఏ శివశంకర్ పరిశీలించారు. విచారణ చేపట్టి నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని అడిషనల్ ఎస్పీ తెలిపారు. ప్రధాన నిందితుడు వెంకటేశ్వరరెడ్డి పోలీసుల అదుపులో ▶ 3లో

మార్కాపురం టిక్కెట్ కోసమేనా.?

- గతంలో ఇచ్చిన హామీపైనే ధీమా!
- సిఎం జగన్‌ను కలిసిన 'జంకె'

సిఎం జగన్‌తో జంకె వెంకటరెడ్డి

ప్రజాశక్తి-మార్కాపురం

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రకాశం జిల్లా అధ్యక్షుడు, మార్కాపురం నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు జంకె వెంకటరెడ్డి కుటుంబీకులతో సహా గురువారం సాయంత్రం కలుసుకున్నారు. తాజా కలయికపై మార్కాపురం నియోజకవర్గంలో సీటు పదిలం కోసమే అంటూ... చర్చ సాగుతోంది.

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున 2014 అసెంబ్లీ ఎన్నికల్లో జంకె వెంకటరెడ్డి పోటీ చేసి ఘన విజయం సాధించారు. అప్పట్లో టిడిపి అధికారంలోకి వచ్చింది. వైసిపి ప్రతిపక్షానికి పరిమితమైంది. ఆ కాలంలో రాష్ట్రంలో వైసిపి నుంచి గెలిచిన 67 మంది ఎమ్మెల్యేల్లో 23 మంది టిడిపి పంచన చేరారు. వైసిపిలో గెలిచి టిడిపిలో చేరిన వారందరూ ఏదొక రకంగా లబ్ధి పొందారనే ప్రచారం జరిగింది. అదే సమయంలో జంకె వెంకటరెడ్డికి బంపర్ ఆఫర్ టిడిపి నేతలు ప్రకటించారు. జంకె వెంకటరెడ్డి మాత్రం ప్రలోభాలకు లొంగలేదు. వైసిపి అధినేత జగన్ వెంటే తన ప్రయాణం అంటూ జంకె వెంకటరెడ్డి వైసిపిలో కొనసాగుతున్నారు. 2019 ఎన్నికల్లో జగన్ సిట్టింగ్ ఎమ్మెల్యేల్లో 40 మందికి టిక్కెట్లు ఇచ్చారు. నలుగురికి అవకాశం ఇవ్వలేదు. అందులో మార్కాపురం నుంచి జంకె వెంకటరెడ్డి టిక్కెట్ రానివారిలో ఉన్నారు. ఆ సమయంలో వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఇచ్చిన గట్టి హామీతో జంకె వెంకటరెడ్డిని శాంతింపజేసినట్లు తెలిసింది. వైసిపి అధికారంలోకి వచ్చిన తరువాత ఎమ్మెల్సీగా చేస్తానని... అలా అవకాశం కుదరకపోతే 2024లో మార్కాపురం నుంచి ఎమ్మెల్యేగా వైసిపి తరపున అవకాశం కల్పిస్తానని చెప్పినట్లు తెలిసింది. దీంతో జగన్ మోహన్‌రెడ్డి మాటను తోసిపుచ్చలేక 2019లో వైసిపి అభ్యర్థి కుందురు నాగార్జునరెడ్డి విజయం కోసం సహకరించారు.

వైసిపి అధికారంలోకి వచ్చిన తరువాత జంకె వెంకటరెడ్డికి ఎమ్మెల్సీగా అవకాశం ఇవ్వలేదు. రాజకీయంగా ఎలాంటి మరక లేని వ్యక్తిగా పేరు తెచ్చుకున్న జంకె వెంకటరెడ్డికి కీలక బాధ్యతలను సిఎం జగన్‌మోహన్‌రెడ్డి అప్పగించారు. వైసిపి జిల్లా అధ్యక్ష పదవిలో జంకె కొనసాగాలని ఆ పార్టీ అధిష్టానం ఆదేశించింది. పార్టీ పెద్దల ఆదేశాలకు అనుగుణంగా జిల్లాలో పార్టీ నిర్వహణ బాధ్యతలను జంకె చేపట్టారు. 2024లో జరిగే ఎన్నికలకు సమయం దగ్గర పడుతోంది. వచ్చే ఎన్నికల్లో సిఎం జగన్ ఇచ్చిన హామీ మేరకు సీటు తమకే లభిస్తుందనే ధీమాతో జంకె వెంకటరెడ్డి ఉన్నారు. పలుమార్లు సిఎం జగన్‌ను కలవాలని నిర్ణయించుకున్నట్లు తెలిసింది. ఎన్నికల సమయంలో హడావుడి కాకుండా ముందు నుంచే సిఎం జగన్ దృష్టిలో ఉండాలని జంకె వెంకటరెడ్డితో పాటు కుమారుడు జంకె రామాంజనేయరెడ్డి, అల్లుడు గాయం కోటిరెడ్డిలతో కలుసుకోవడం జరిగింది. సిఎం జగన్‌మోహన్‌రెడ్డితో సుదీర్ఘంగా ▶ 3లో

మాట్లాడుతున్న కలెక్టర్ దినేష్‌కుమార్

ప్రతి ఓటునూ

క్షుణ్ణంగా పరిశీలిస్తున్నాం..

ఇఇఒకు వివరించిన కలెక్టర్ దినేష్‌కుమార్

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

సాధారణ ఎన్నికలకు సంబంధించి ప్రతి ఓటును క్షుణ్ణంగా పరిశీలించి ఓటర్ల ఇళ్ల వద్దకు వెళ్లి విచారణ జరుపుతున్నట్లు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్‌కుమార్ మీనాకు కలెక్టర్ ఏఎస్.దినేష్‌కుమార్ వివరించారు. సాధారణ ఎన్నికలకు సంబంధించి ఓటర్ల నమోదు, తొలగింపులు 100 శాతం ఓటర్ల జాబితా స్వచ్ఛీకరణపై శుక్రవారం సిఇఒ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి జిల్లా కలెక్టర్లకు పలు సూచనలు చేశారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ సక్రమైన వాటినే ముందుగా నోటీసు ఇచ్చి విచారణలో ఓటర్ల సంతకాలు తీసుకొని చేర్చటం, తొలగించటం చేయాలన్నారు. ఎప్పటికప్పుడు పెండింగ్ లేకుండా క్లియర్ చేయాలని, ఒకే ఇంట్లో 10 ఓట్లు ఉండటం, డోర్ నెంబర్ లేని ఓటర్లను గుర్తించి వాటిని సవరించాలన్నారు. బూత్ లెవల్ ఆఫీసర్స్ వారి విధులలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. ఇప్పటికే 10 మందిపై చర్యలు తీసుకోవటం జరిగిందన్నారు. ఈఆర్ఒలు బిఎల్ఒలతో తరచుగా సమావేశాలు జరిపి సూచనలు చేయాలని, ఫొటోలు తప్పుగా ఓటర్ల జాబితాలో ఉంటే సవరించాలన్నారు. జులైలో జరగబోయే ఇంటింటి పరిశీలనలో నికచ్చిగా ఓటర్ల జాబితాను బిఎల్ఒలు తయారు చేయాలన్నారు. బిఎల్ఒలు రాజకీయ పార్టీ సమావేశాల్లో పాల్గొనకూడదని, అటువంటి సంఘటనలు తమ దృష్టికి వస్తే కఠినచర్యలు ఉంటాయని ఈఆర్ఒలకు ▶ 2లో

బ్లాక్‌స్పాట్స్ గుర్తించినా.. ప్రమాదాలు నివారించలేరా.?

(మొదటిపేజీ తరువాయి)

సెంటర్ ఏర్పాటు చేయాలన్నారు. ఇందుకోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలన్నారు.

జాతీయ రహదారులపైనే అధికంగా ప్రమాదాలు జరుగుతున్నాయని, వాటిని నివారించడానికి అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టరు చెప్పారు. మతులు, క్షతగాత్రుల సంఖ్య పెరుగుతుంటే అధికారులు ఎందుకు స్పందించడం లేదని నిలదీశారు. ప్రధానంగా అద్దంకి నామ్ రహదారిపై ప్రమాదాలు ఎక్కువగా జరుగు తున్నాయన్నారు. అద్దంకి పట్టణం వెలుపల జరుగుతున్న రహదారి ప్రమాదాల నివారణపై అధికారులు ప్రత్యేకంగా దష్టి పెట్టాలన్నారు. రహదారి విస్తరణ పనులు వేగంగా చేపట్టాలన్నారు. చిన్నగంజాం నుండి రేపల్లె వరకు నిర్మాణంలో ఉన్న 216 జాతీయ రహదారి పనులు త్వరగా పూర్తిచేయాలన్నారు. 97 కి.మీ పొడవున జిల్లాలో నిర్మిస్తున్న రహదారిపై హెచ్చరిక బోర్డులు, బ్యారికేడ్లు ఏర్పాటు చేయలన్నారు. ముఖ్యంగా వాహనాల డ్రైవర్ల కోసం విశ్రాంతి స్థలాన్ని కేటాయించాలన్నారు. ఇందుకోసం భూసేకరణ ప్రక్రియ వేగంగా చేపట్టాలన్నారు. చిన్నగంజాం బ్రిడ్జి వద్ద రహదారి కుంగడంతో ప్రమాదాలు జరుగు తున్నట్లు గుర్తించామని అధికారులు కలెక్టర్ దష్టికి తెచ్చారు. తక్షణమే మరమ్మతు పనులు చేపట్టాలని జాతీయ రహదారుల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో ఏఎస్‌పి టి.మహేష్‌బాబు, ఆర్‌టిఒ చంద్రశేఖర్రెడ్డి, జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ, అనుబంధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ప్రతి ఓటునూ క్షుణ్ణంగా పరిశీలిస్తున్నాం..

(మొదటిపేజీ తరువాయి)

సూచించారు. త్వరలో బిఎల్‌ఒలకు డివిజన్ల వారీగా సమావేశాలు ఉంటాయన్నారు. ఎన్నికల ప్రక్రియ ప్రారంభం కావటంలో అందరూ జాగ్రత్తగా విధులలో ఉండకపోతే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని అధికారులను కలెక్టర్ హెచ్చరించారు. కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ కె.శ్రీనివాసులు, డిఆర్‌ఒ ఆర్.శ్రీలత, ఈఆర్‌ఒలు పాల్గొన్నారు.

డాక్యుమెంట్లు పోయినవి

ప్రకాశం జిల్లా, ఒంగోలు మండలం, ఒంగోలు దొడ్డా చింపిరయ్య గారి కుమారుడు దొడ్డా వెంకట్రావు అను నేను ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా తేది : 19-8-1993 దిన కల్లూరి యల్లమంద వగైరాల వద్ద విక్రయం పొంది ఒంగోలు సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్ నందు దస్తావేజు నెం. 3559/1993 రుగా రిజిస్టర్ చేయించియుండగా నేను తేది. 12-06-2023 దిన ద్విచక్రవాహనంపై ఒంగోలు కర్నూల్‌రోడ్డులో గల వర్మ ఫాస్ట్‌ఫుడ్స్ నందు టిఫెన్ చేసి సెయింట్ జేవియర్స్ స్కూల్ వద్ద గల స్టేట్ బ్యాంక్‌లోకి పోవుచుండగా ఒరిజినల్ దస్తావేజు పోయినవి కావున ఎవరికైననూ సదరు దస్తావేజు దొరికిన యెడల సెల్ నెం. 9985558030 తెలియజేయ గలరు.

ఇట్లు
దొడ్డా వెంకట్రావు
ఒంగోలు, సెల్ : 9985558030

డాక్యుమెంట్లు పోయినవి

ప్రకాశం జిల్లా, ఒంగోలు మండలం, కరవది గ్రామం, గుట్లపల్లి రామారావు గారి కుమారుడు గుట్లపల్లి సురేంద్రకుమార్ అను నేను ఇందు మూలముగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా తేది : 19-8-1993 దిన కల్లూరి యల్లమంద వగైరాల వద్ద విక్రయం పొంది ఒంగోలు సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్ నందు దస్తావేజు నెం. 3560/1993 రుగా రిజిస్టర్ చేయించి యుండగా నేను తేది : 12-6-2023 దిన ద్విచక్ర వాహనంపై ఒంగోలు కర్నూల్ రోడ్డులో గల నవభారత్ బిల్డింగ్స్ దగ్గర మారుతీ నగర్, 1వ లైను దగ్గర ఆటో ఎక్కుతుండగా ఒరిజినల్ డాక్యుమెంట్లు జారి పడిపోయినాయి. కావున ఎవరికైననూ దొరి కిన యెడల సెల్ నెం. 9985558030 తెలియ జేయగలరు.

ఇట్లు
గుట్లపల్లి సురేంద్రకుమార్
కరవది గ్రామం, ఒంగోలు (మం), ప్రకాశం జిల్లా.
సెల్ : 9985558030

CHANGE OF NAME

I,DEVARAPALLI HANUMAYAMMA W/o.KODANDA RAMIREDDY(old Name) R/o.D.No.9-101,Medarametla Village, Korisapadu Mandal,Bapatla District,A.P., I have Changed my name from **DEVARAPALLI HANUMAYAMMA** to **DEVARAPALLI ARUNA W/o. KODANDA RAMIREDDY(New Name)** Hence forth i will be know as **DEVARAPALLI ARUNA** will be applicable for all Purpose

CHANGE OF NAME

I,Mahammad khasim shaik,have changed my son's name from Mohd Naushad Shaikh to shaik Mohammad Noushad and changed my wife's name from Reshma Sultana to Shaik Reshma vide affidavit number 40AA63686 I,Mahammad khasim shaik have changed my name from Mohammad khasim shaik to Mahammad khasim shaik vide affidavit number 40AA63687

GENERAL NOTICE
IN THE COURT OF THE PRL.SENIOR CIVIL JUDGE::GUNTUR
S.O.P No: 21/2023

Between:
Gera Jai Deep, S/o.Achari,
R/o.Door No:26-39-131/14C,11th line
A.T.Agraharam, Guntur .....Petitioner
And
1)Kattupalli Narasimha Rao, S/o.Punnaiah
2)Kattupalli Suvarnamani,
W/o.Narasimha Rao,
3)Kattupalli Subhakar Babu,
S/o.Narasimha Rao,
all are R/o.6-10-105/1, Isukapalli, kommurivari street, 19 th ward, Repalle, Guntur Dist.
4)The Superintendent, India post, RMS, "Y" Division, Vijayawada-520001, N.T.R Dist.

పై నెంబరు O.P లోని పిటీషనర్, తన భార్య అయిన కట్టుపల్లి అనూష(Employee No.10167084) R-4 వద్ద పని చేస్తూ ది:19-09-2022 న మరణించినందున ఆమె యెక్క డెత్ బెనిఫిట్, ఉద్యోగము వగైరాలు పిటీషనరు పొందుటకై వారసత్వ సర్టిఫికెట్ కోరకు దాఖలు చేయగా శ్రీకోర్టు వారు జనరల్ నోటీసు నిమిత్తము ది:10-07-2023కి వాయిదా వేసినారు. కావున ఆ రోజున ఉ. గం.10-30ని.లకు ఆక్షేపణలు ఉన్నవారు పై కోర్టు వారి యెదుట హజరై వారికి గల ఆక్షేపణలు తెలుపుకోనగలరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
వాయిదా తేది:10-07-2023

వణుకూరి శ్రీనివాస రెడ్డి,
పిటీషనరు తరపు అడ్వకేట్,
గుంటూరు.

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S.NO 29/2018

బత్తుల సుబ్బయ్య ..వాది
వర్సస్
1.కొప్పరపు కళ్యాణి .. ప్రతివాదులు
2.చిలకల పెద్ద పోలయ్య
3.కడప వెంకటరెడ్డి
4.కొప్పరపు రామకృష్ణ
టు,
1వ ప్రతివాది చిరునామా
కొప్పరపు కళ్యాణి భర్త సురేంద్ర నాథ్,
వయస్సు 43 సంవత్సరాలు,హిందూ, రామాలయం వీధి, క్రిష్ణంశెట్టి పల్లి గ్రామం, గిద్దలూరు మండలం, ప్రకాశం జిల్లా

పై నెంబరు దావాలో వాది మీ నుండి పరిహారం రాగోరి పై దావా దాఖలు చేసినందున, సదరు దావాలో నీవు కోర్టుకు హాజరై ఆక్షేపణలు తెలుపుటకు తేదీ 01-08-2023న వాయిదా వుండినది. కావున నీవు వాయిదా రోజున ఉదయం 10-30 నిమిషాలకు నీవు స్వయంగా కానీ, లేదా నీ వకీలు ద్వారా గాని పై కోర్టులో హాజరై నీ ఆక్షేపణలుంటే తెలుపుకునేది, లేనిచో నీ పరోక్షమందు సదరు దావాను విమర్శించి తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //
గిద్దలూరు
తేదీ 16-06-2023

ఇట్లు
శ్రీ ఎ.తిరుమల ప్రసాద్,
వాది పరం అడ్వకేట్,
గిద్దలూరు, ప్రకాశం జిల్లా.
ఆంధ్ర ప్రదేశ్
సెల్ నెం. 9393442442

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S.NO 477/2021

ఆరవీటి లీలావతి .....వాది
యెదరి
పరుచూరి సత్యనారాయణ ...ప్రతివాది
టు,
ప్రతివాది చిరునామా
పరుచూరి సత్యనారాయణ తండ్రి వీరయ్య,
ఆకవీడు గ్రామం, రాచెర్ల మండలం,
ప్రకాశం జిల్లా.

పై నెంబర్ దావాలో మీపై దావా పరిహారం కొరకు దావా దాఖలు చేసి యున్నందున, మీకు సమను నిమిత్తము 20-06-2023 తేదికి వాయిదా వేసియున్నారు. కనుక తేదీ 20-06-2023 ఉదయం 10:30 గంటలకు మీరు స్వయముగా కానీ, మీ వకీలు గారి ద్వారా గాని పై కోర్టులో సంజాయిషీ చెప్పుకోవలసియున్నది. లేని యెడల మీ పరోక్షమందు దావాను విమర్శించి తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //
దావా తేదీ: 20-06-2023

ఇట్లు
కాకునూరి హిమశేఖరరెడ్డి,
వాది పరం న్యాయవాది,
గిద్దలూరు, ప్రకాశం జిల్లా.

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S.NO 474/2021

యనుముల పాండు రంగారెడ్డి ..వాది
యెదరి
పరుచూరి సత్యనారాయణ ..ప్రతివాది
టు,
ప్రతివాది చిరునామా
పరుచూరి సత్యనారాయణ తండ్రి వీరయ్య,
ఆకవీడు గ్రామం, రాచెర్ల మండలం,
ప్రకాశం జిల్లా.

పై నెంబర్ దావాలో మీపై దావా పరిహారం కొరకు దావా దాఖలు చేసి యున్నందున, మీకు సమను నిమిత్తము 19-06-2023 తేదికి వాయిదా వేసియున్నారు. కనుక తేదీ 19-06-2023 ఉదయం 10:30 గంటలకు మీరు స్వయముగా కానీ, మీ వకీలు గారి ద్వారా గాని పై కోర్టులో సంజాయిషీ చెప్పుకోవలసియున్నది. లేని యెడల మీ పరోక్షమందు దావాను విమర్శించి తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //
దావా తేదీ: 19-06-2023

ఇట్లు
కాకునూరి హిమశేఖరరెడ్డి,
వాది పరం న్యాయవాది,
గిద్దలూరు, ప్రకాశం జిల్లా.

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
IA 749/2021
in
O.S.NO 474/2021

యనుముల పాండురంగారెడ్డి ..పిటిషనర్ / వాది
యెదరి
పరుచూరి సత్యనారాయణ ..రెస్పాండెంట్ / ప్రతివాది
రెస్పాండెంట్ చిరునామా
పరుచూరి సత్యనారాయణ తండ్రి వీరయ్య,
ఆకవీడు గ్రామం, రాచెర్ల మండలం,
ప్రకాశం జిల్లా.

పై నెంబర్ పిటిషన్ లో మీపై పిటిషన్ పరిహారం కొరకు దావా దాఖలు చేసి యున్నందున, మీకు నోటీసు నిమిత్తము 19-06-2023 తేదికి వాయిదా వేసియున్నారు. కనుక తేదీ 19-06-2023 ఉదయం 10:30 గంటలకు మీరు స్వయముగా కానీ, మీ వకీలు గారి ద్వారా గాని పై కోర్టులో సంజాయిషీ చెప్పుకోవలసియున్నది. లేని యెడల మీ పరోక్షమందు పిటిషన్ ను విమర్శించి తీర్మానించబడును

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //
పిటిషన్ తేదీ: 19-06-2023

ఇట్లు
కాకునూరి హిమశేఖరరెడ్డి,
పిటిషనర్ పరం న్యాయవాది,
గిద్దలూరు, ప్రకాశం జిల్లా.

ది ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు: మార్కాపురం
ఓ.ఎస్.నెం: 155/2020

బచ్చు శంకర్ .... వాది
వర్సెస్
తిరువీది పెద్ద వెంకటేశ్వర్లు (చనిపోయిన వ్యకి)
అతని వారసులు .... ప్రతివాదులు
టు,
1. తిరువీది విద్యాసాగర్, తండ్రి: పెద్ద వెంకటేశ్వర్లు
2. తిరువీది సత్యనారాయణ, తండ్రి: పెద్ద వెంకటేశ్వర్లు
3. తిరువీది సుధారాణి, భర్త: పెద్ద వెంకటేశ్వర్లు
హిందూ, బిఎంపిఎస్ ట్రాన్స్‌పోర్టు ఆఫీసు దగ్గర, విజయ టాకీస్ రోడ్డు, మార్కాపురం గ్రామం మరియు మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు దావాలోని వాది బాకీ వసూలు నిమిత్తం దావా దాఖలు చేసి మీకు దావా సమన్లు అనేక పర్యాయములు పంపగా మీరు తీసుకోనందున పేపరు ప్రకటన ద్వారా సమన్లు జారీ అగుటకు ఉత్తర్వులు ఇచ్చియున్నారు. మీ సమన్లు నిమిత్తం వాయిదా 03-07-2023వ తేదీన పై కోర్టు నందు ఉన్నది. ఆ రోజు ఉదయం 10:30 గంటలకు పై కోర్టు వారి ఎదుట హాజరై మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకొన వలసినది. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించెదరని ఇందు మూలముగా తెలియజేయ డమైనది.

(కోర్టు వారి ఉత్తర్వులతో)

ఇట్లు
తొమ్మండ్రు హరికృష్ణ
వాది తరపు అడ్వకేట్
మార్కాపురం,
సెల్: 809999793.

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
I.A.NO 72/2018
in
O.S.NO 29/2018

బత్తుల సుబ్బయ్య ..పిటిషనర్/వాది
వర్సస్
1.కొప్పరపు కళ్యాణి ..రెస్పాండెంట్లు / ప్రతివాదులు
2.చిలకల పెద్ద పోలయ్య
3.కడప వెంకటరెడ్డి
4.కొప్పరపు రామకృష్ణ
టు,
1వ రెస్పాండెంట్ / ప్రతివాది చిరునామా
కొప్పరపు కళ్యాణి భర్త సురేంద్ర నాథ్,
వయస్సు 43 సంవత్సరాలు,హిందూ, రామాలయం వీధి,క్రిష్ణంశెట్టి పల్లి గ్రామం, గిద్దలూరు మండలం, ప్రకాశం జిల్లా

పై నెంబరు దావాలో పిటిషనర్ / వాది మీ నుండి పరిహారం రాగోరి పై నెంబరు పిటిషన్ దాఖలు చేసినందున, సదరు దావాలో నీవు కోర్టుకు హాజరై ఆక్షేపణలు తెలుపుటకు తేదీ 01-08-2023న వాయిదా వుండినది. కావున నీవు వాయిదా రోజున ఉదయం 10-30 నిమిషాలకు నీవు స్వయంగా కానీ, లేదా నీ వకీలు ద్వారా గాని పై కోర్టులో హాజరై నీ ఆక్షేపణలుంటే తెలుపుకునేది, లేనిచో నీ పరోక్షమందు సదరు పిటిషన్‌ను విమర్శించి తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //
గిద్దలూరు
తేదీ 16-06-2023

ఇట్లు
శ్రీ ఎ.తిరుమల ప్రసాద్,
పిటిషనర్/వాది పరం అడ్వకేట్,
గిద్దలూరు, ప్రకాశం జిల్లా.
ఆంధ్ర ప్రదేశ్
సెల్ నెం. 9393442442

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
IA 756/2021
in
O.S.NO 477/2021

ఆరవీటి లీలావతి ....పిటిషనర్ / వాది
యెదరి
పరుచూరి సత్యనారాయణ ..రెస్పాండెంట్ / ప్రతివాది
రెస్పాండెంట్ చిరునామా
పరుచూరి సత్యనారాయణ తండ్రి వీరయ్య,
ఆకవీడు గ్రామం, రాచెర్ల మండలం,
ప్రకాశం జిల్లా.

పై నెంబర్ పిటిషన్ లో మీపై పిటిషన్ పరిహారం కొరకు దావా దాఖలు చేసి యున్నందున, మీకు నోటీసు నిమిత్తము 20-06-2023 తేదికి వాయిదా వేసియున్నారు. కనుక తేదీ 20-06-2023 ఉదయం 10:30 గంటలకు మీరు స్వయముగా కానీ, మీ వకీలు గారి ద్వారా గాని పై కోర్టులో సంజాయిషీ చెప్పుకోవలసియున్నది. లేని యెడల మీ పరోక్షమందు పిటిషన్ ను విమర్శించి తీర్మానించబడును

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //
పిటిషన్ తేదీ: 20-06-2023

ఇట్లు
కాకునూరి హిమశేఖరరెడ్డి,
పిటిషనర్ పరం న్యాయవాది,
గిద్దలూరు, ప్రకాశం జిల్లా.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నీటిపారుదల అభివృద్ధి సంస్థ
కార్యనిర్వాహక ఇంజినీర్ వారి కార్యలయం
ఒంగోలు విభాగం- ప్రకాశం జిల్లా

ఇ-ప్రొక్యూర్మెంట్ టెండర్ నోటిస్ నెంబర్ : **03 & 04/2023-24, తేదీ : 14-06-2023**
పనిపేరు : బాపట్ల జిల్లా, వేటపాలెం మండలం, వేటపాలెం స్ట్రెయిట్ కట్ మీద గల మోటుపల్లి మరియు నాయనిపల్లి ఎత్తిపోతల పథకములకు మరమ్మత్తు రెండు పనులు చేయుట (CMDF).
రెండు పనుల అంచనావిలువ : రూ.7.26 లక్షలు (రూ. 3.63 లక్షలు + రూ.3.63 లక్షలు)
ఇ-ప్రొక్యూర్మెంట్ టెండర్ నోటీసు నెంబర్ : **05/2023-24 తేదీ: 14-06-2023**
పనిపేరు : ప్రకాశం జిల్లా, తాళ్ళూరు మండలం, దోర్నపు వాగుమీద గల దారంవారిపాలెం ఎత్తిపోతల పథకమునకు మరమ్మత్తు పనులు చేయుట (CMDF)
అంచనా విలువ : రూ.5.16 లక్షలు
పని పూర్తి చేయవలిసిన కాలము : ఒక నెల
పై పనుల కొరకు

ఎ) బిడ్ డాక్యుమెంట్లు డౌన్ లోడింగ్ ప్రారంభము	తేదీ : 17.06.2023	ఉదయం	11:00 గం.
బి) బిడ్ డాక్యుమెంట్లు డౌన్ లోడింగ్ ముగింపు	తేదీ: 03.07.2023	మధ్యాహ్నం	1:00 గం.
సి) బిడ్ స్వీకరణకు చివరి తేదీ మరియు సమయము	తేదీ: 03.07.2023	సాయంత్రం	3:00 గం.
డి) బిడ్ తెరచు తేదీ మరియు సమయము	తేదీ: 03.07.2023	సాయంత్రం	4:00 గం.

తదుపరి వివరముల కొరకు www.eprocurement.gov.in వెబ్‌సైట్ లో చూడవచ్చును

కార్యనిర్వాహక ఇంజినీర్
ఎ.పి.ఎస్.ఐ.డి.సి,
ఒంగోలు, ప్రకాశం జిల్లా

జాతీయ రహదారిపై లారీ బీభత్సం

- అదుపుతప్పి ఎదురుగా వస్తున్న మరో లారీని ఢీ కొట్టిన వైనం
- ఇద్దరికి తీవ్ర గాయాలు మరో ఇద్దరికి స్వల్ప గాయాలు
- బెంగళూరు నుంచి కలకత్తాకు టమాటా లోడుతో వెళుతుండగా మార్టూరు వద్ద ప్రమాదం

ప్రజాశక్తి-మార్టూరు రూరల్

డ్రైవర్ నిద్ర మత్తు కారణంగా అదుపుతప్పిన లారీ జాతీయ రహదారిపై బీభత్సం సృష్టించింది. రోడ్డు మధ్యలోని డివైడర్‌ను ధ్వంసం చేసుకుంటూ వెళుతూ బోల్తా పడింది. హైవే పెట్రోలింగ్ పోలీస్ సిబ్బంది కథనం ప్రకారం.. బెంగళూరు నుంచి కలకత్తాకు టమోటా లోడు తీసుకు వెళు తున్న లారీ మార్టూరు సమీపంలోని కోనంకి వద్ద జాతీయ రహదారిపై అదుపుతప్పింది. రోడ్డు మధ్యలోని డివైడర్‌ని ధ్వంసం చేసుకుంటూ ఎదురుగా వస్తున్న వాహనాలపైకి దూసుకెళ్లింది. ఈ ఘటనలో కలకత్తాకు చెందిన లారీ సిబ్బంది రాజు, అశోక్‌తో పాటు విజయవాడ నుంచి ఒంగోలు

అదుపుతప్పి బోల్తా పడిన లారీ

వైపు వెళ్తున్న ఐషర్ లారీ డ్రైవర్, క్లీనర్ రాజేష్ కుమార్, శశికుమార్‌లు తీవ్రంగా గాయపడ్డాడు. డ్రైవర్ నిద్ర మత్తు కారణంగానే ఈ ప్రమాదం చోటు చేసుకుందని పోలీసులు భావిస్తున్నారు. జాతీయ రహదారిపై అదుపుతప్పిన లారీ రాంగ్ రూట్‌లో దూసుకు రావడాన్ని గమనించిన వెనుక వాహనదారులు అప్రమత్తమవడంతో పెను ప్రమాదం తప్పింది. ఈ ప్రమాదంలో కలకత్తాకు తీసుకెళ్తున్న టమాటా లోడ్ మొత్తం నేలపాలు కావడంతో తీవ్ర నష్టం వాటిల్లింది. సమాచారం అందుకున్న హైవే పెట్రోలింగ్ పోలీస్ సిబ్బంది, మార్టూరు పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని క్షతగాత్రులను మార్టూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. రోడ్డుకు అడ్డంగా పడిపోయిన లారీలను పక్కకు తీసిన జాతీయ రహదారి అధికారులు ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు.

గాయపడిన డ్రైవరు

పగబట్టి.. తగలబెట్టారు.!

(మొదటిపేజీ తరువాయి)

ఉన్నట్లు సమాచారం.

అండగా ఉంటాం..: ఎస్ఎఫ్ఐ

దాసరి అమర్నాథ్ కుటుంబానికి ప్రభుత్వం న్యాయం చేయాలని, ఇప్పటికే అమర్నాథ్ తండ్రి చనిపోయాడని.. అమర్నాథ్ మృతితో ఆ కుటుంబం మరింత కష్టాల్లో పడిందని ఎస్ఎఫ్ఐ నాయకులు రవి, గోపి, సిఐటియు నాయకులు శరత్ అన్నారు. బాధిత కుటుంబంతో మాట్లాడి.. వారికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. గుంటూరు జనరల్ హాస్పిటల్‌లోని అమర్నాథ్ మతదేహాన్ని సందర్శించి.. సంతాపం తెలిపారు. ప్రశాంతమైన డెల్టా ప్రాంతంలో ఇలాంటి హత్య.. ప్రజలలో భయాందోళనలను కలిగిస్తున్నాయని, పిల్లలను ఒంటరిగా ఒయటకు పంపాలంటేనే భయపడే పరిస్థితులు నెలకొన్నాయని చెప్పారు. ఇటువంటి సంఘటన పునరావృతం కాకుండా నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

మార్కాపురం టిక్కెట్ కోసమేనా.?

(మొదటిపేజీ తరువాయి)

చర్చించే అవకాశం మాత్రం లభించలేదు. దీంతో మరోసారి ప్రత్యేకంగా జగన్‌ను కలుసుకునేందుకు అపాయింట్‌మెంట్ కోరినట్లు తెలిసింది. సిఎం జగన్ కూడా జంకె కుటుంబీకులతో మాట్లాడారు. జిల్లాలో వైసిపి మరింతబలోపేతం అయ్యేలా పనిచేయాలని సూచించినట్లు తెలిసింది.

పాతమాగులూరు ఎస్టీ కాలనీలో 'గడప గడపకూ'

ప్రజాశక్తి-సంతమాగులూరు

పేదవారి సంక్షేమమే ముఖ్యమంత్రి జగనన్న లక్ష్యమని రాష్ట్ర శాప్ నెట్ కార్పొరేషన్ చైర్మన్ అద్దంకి నియోజకవర్గం వైసీపీ ఇన్‌ఛార్జి బాచిన కృష్ణ చైతన్య అన్నారు. శుక్రవారం మండలం లోని పాతమాగులూరు గ్రామంలో ఎస్టీ కాలనీలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్య క్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ వాలంటీర్లు, అధికారులు, నాయకులతో కలిసి కాలనీలోని గడప గడపకూ వెళ్లి సంక్షేమ పథకాల గురించి వివరించారు. గ్రామ వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది పనితీరును కాలనీవాసులను అడిగి తెలుసుకున్నారు. రానున్న కాలంలో మరిన్ని సంక్షేమ పథకాల అమలుకు, మళ్లీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. ముందుగా కాలనీవాసులు చైతన్యకు ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వై ఎలమంద, వైసిపి మండల పార్టీ కన్వీనర్ చింతా రామారావు, గ్రామ పార్టీ కన్వీనర్ బి కృష్ణారెడ్డి, ఓబులరెడ్డి, జిర్రా విజయబాబు, కోటిరెడ్డి, గ్రామ సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

'గడప గడపకూలో' పాల్గొన్న కృష్ణ చైతన్య

పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాసం

ప్రజాశక్తి-వేటపాలెం

మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల కొణిజేటి చేనేతపురి చల్లారెడ్డిపాలెం పంచాయతీలో జగనన్న విద్యా కానుక, సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమంలో శు క్రవారం వేటపాలెం జడ్పిటిసి బండ్ల తిరుమలాదేవి పాల్గొన్నారు. కొణిజేటి చేనేతపురి మండల పరిషత్ పాఠశాలలో జగనన్న విద్య కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు నోట్ బుక్స్, టెక్స్ట్ బుక్స్ నూతనంగా చేరిన విద్యార్థులకు సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రమోషన్ మీద బదిలీపై వెళుతున్న ఉపాధ్యాయులు డేటా ప్రేమసాగర్, జె అరుణ, అన్నపూర్ణలను ఘనంగా సన్మానించారు. నూతనంగా పాఠశాలకు ఉపాధ్యాయులుగా వచ్చిన ఖాదర్ మున్నీసా, ఎం అరుణ, ఎం శ్రీనివాసరావు, జ్యోతి, కరుణశ్రీ కూడా స్కూల్ కమిటీ చైర్మన్ తారక రామారావు విద్యార్థుల తల్లిదండ్రులు అత్యంత ఘనంగా సన్మానించారు. ఈ యొక్క కార్యక్రమం బుర్ల సాంబశివరావు మాస్టారు ఆధ్వర్యంలో నిర్వహించారు.

హాజరైన జడ్‌పిటిసి బండ్ల తిరుమల దేవి

అస్థిపంజరాన్ని పరిశీలిస్తున్న పోలీసులు (ఇన్‌సెట్‌లో) పెనికిచర్ల నారాయణ (ఫైల్)

అస్థిపంజరం లభ్యం

ప్రజాశక్తి-పామూరు

పామూరు పాత చెరువులో ఓ ఆస్థిపంజరం శుక్రవారం లభ్యమైంది. ఈ విషయం గురించి తెలుసుకున్న ఎస్ఐ సురేష్‌యాదవ్ ఘటనా స్థలాన్ని చేరుకొని ఆస్థిపంజరాన్ని పరిశీలించారు. ఎస్ఐ కథనం ప్రకారం.. పామూరు పంచాయతీ పరిధిలోని గోపాలపురం గ్రామానికి చెందిన పెనికిచర్ల నారాయణ(35) అనే యువకుడు 16.01.2023 నుంచి కనిపించడం లేదని కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ క్రమంలో చెరువులో అస్థిపంజరం ఉండటాన్ని గుర్తించిన మేకల కాపర్లు పోలీసులకు సమాచారం అందించారు. దీంతో పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని నారాయణ కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. వారు ఘటనా స్థలానికి చేరుకొని అస్థిపంజరానికి ఉన్న మొలతాడు, మెడలోని తాయిత్తు ఆధారంగా మృతదేహం నారాయణదేనని నిర్ధారణకు వచ్చారు. మృతుడిని నిర్ధారించేందుకు అస్థిపంజరాన్ని పోస్టుమార్టానికి తరలించారు. విఆర్ఒ ఖాజారఫీ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ముమ్మరంగా ఉపాధి హామీ పనులు

ప్రజాశక్తి-రేపల్లె

రేపల్లె మండలంలో చెన్నువల్లివారిపాలెం గ్రామంలో ఉపాధి హామీ పనులు ముమ్మరంగా కొన సాగుతున్నాయి. వ్యవసాయ పనులు లేక కూలీలు ఉపాధిహామీ పనులు చేసేందుకు పెద్ద సంఖ్యలో వస్తున్నారు. అధికారులు సైతం పనులను పర్యవేక్షిస్తూ కూలీల హాజరు శాతాన్ని పెంచేలా చర్యలు తీసుకుంటున్నారు. ఉపాధి కూలీలు పనులు చేసే సమయంలో తప్పకుండా జాగ్రత్త వహించాలని గ్రామ సర్పంచ్ ముత్తిరెడ్డి జయరామయ్య సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్దేశించిన కొలతల ప్రకారం పనులు చేయాలన్నారు. ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీలకు కొలతల ప్రకారం కూలి అందజేయాలని సర్పంచ్ అధికారులకు తెలిపారు. ఆయన శు క్రవారం చెన్నుపల్లి వారిపాలెం గ్రామంలో కొనసాగుతున్న ఉపాధి పనులను పర్యవేక్షించారు. ఉపాధి హామీ పనుల్లో ఎలాంటి అవకతవకలకు తావులేకుండా చూసుకోవాలని పంచాయతీ కార్యదర్శికి సూచించారు.

ఉపాధి పనులు చేస్తున్న కూలీలు

కాలి బూడిదైన పూరి గుడిసె

గంగుపల్లిలో పూరిల్లు దగ్ధం

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెం మండలంలోని గంగుపల్లి ఎస్సీ కాలనీలో నివాసం ఉండే దుగ్గే గురవమ్మ పూరిల్లు పూర్తిగా దగ్ధమై నిరాశ్రయురాలైంది. శుక్రవారం ఇంట్లో వంట చేసుకునే సమయంలో ప్రమాదవశాత్తు ఇంటికి నిప్పు అంటుకోవటంతో ఇల్లు పూర్తిగా దగ్ధమైంది. దీంతో ఇంట్లో ఉన్న దుస్తులు, వంట సామగ్రి, దాచుకున్న మూడు వేల రూపాయల నగదు పూర్తిగా కాలిపోయాయి. దాదాపు రూ.15 వేల ఆస్తి నష్టం జరిగిందని బాధితురాలు వాపోయారు. బాధితురాలికి 75 సంవత్సరాల వయస్సు ఉంటుంది. ఆమెకు నా అనే వారు ఎవరూ లేరు. పింఛన్ డబ్బులతో జీవనం సాగిస్తోంది. నిరాశ్రయురాలినైన తనను ప్రభుత్వమే ఆదుకోవాలని కోరుతోంది.

అగ్ని ప్రమాదానికి ఆహుతి అయిన ఇల్లు

ఇంట్లో సామాన్లు దగ్ధం

ప్రజాశక్తి-కొండపి

ఎండ వేడికి అగ్ని ప్రమాదం సంభవించిన సంఘటన కొండపి పట్టణంలో జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. కొండపిలోని కామేపల్లి రోడ్డులో గల పాత కార్పొరేషన్ బ్యాంకు వెనుక ఉన్న బాస్కర్ ప్రసాద్ ఇంట్లో ఎండ వేడికి అగ్ని ప్రమాదం సంభవించింది. ప్రసాద్ హెూల్‌సేల్ వ్యాపారం చేసేవాడు. ఇంటి నిండా బిస్కెట్లు, చాక్లెట్లు, తినుబండరాలు అన్నీ ఒక స్టాక్ రూమ్‌లో నిండిపోయాయి. ఒక్కసారిగా ఇంట్లోంచి పొగలు రావడంతో గమనించిన ఇంటి యజమాని అప్రమత్తమయ్యారు. దీంతో మనుషులకు ఎటువంటి ప్రమాదం జరగలేదు. సరుకు, తినుబండరాలు అగ్నికి ఆహుతి అయిపోయాయి. ఇళ్ల మధ్య ఇళ్లు కావడంతో, పక్కనే ఫైనాన్స్ ఆఫీస్ ఉండటంతో జనం భయభ్రాంతులకు గురయ్యారు. సంఘటన తెలుసుకున్న అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన వచ్చి మంటలను ఆర్పడంతో పెద్ద ప్రమాదం తప్పింది. అగ్ని ప్రమాదంలో సుమారు రూ.లక్ష విలువైన వస్తువులు, సరుకు నష్టం జరిగిందని యజమాని తెలిపారు.

స్థల వివాదంలో కొట్లాట

రెండు గ్రూపులపై కేసు నమోదు

ప్రజాశక్తి-కొండపి

కొండపి మండలంలోని కట్టుబడిపాలెం గ్రామంలో స్థల విషయంలో ఇరువర్గాల మధ్య జరిగిన కొట్లాట సంఘటనపై కొండపి ఎస్ఐ వైవి రమణయ్య కేసు నమోదు చేశారు. ఆయన తెలిపిన వివరాల మేరకు.. కట్టుబడిపాలెం గ్రామానికి చెందిన గుంటూరు తిరుపతిస్వామి, దామ మురళి అనే రెండు గ్రూపుల మధ్య దీర్ఘ కాలికంగా కొనసాగుతున్న స్థల వివాదం విషయంలో శుక్రవారం ఘర్షణ జరిగింది. ఇరు గ్రూపుల్లో పలువురికి గాయాలు కావడంతో వారు ముందుగా కొండపి ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రథమ చికిత్స చేయించుకొని మెరుగైన వైద్యం కోసం ఒంగోలు రిమ్స్‌కు తరలించారు. ఆసుపత్రి నుంచి ఇరు గ్రూపుల నుంచి వచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

అర్హులందరికీ అక్రిడిటేషన్లు: కలెక్టర్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

అర్హులైన మీడియా ప్రతినిధులందరికీ అక్రెడిటేషన్ కార్డులు అందజేస్తామని జిల్లా కలెక్టరు పి రంజిత్ బాషా తెలిపారు. అక్రిడిటేషన్ జిల్లా స్థాయి కమిటీ తొలి సమావేశం శుక్రవారం స్థానిక కలెక్టర్ ఛాంబర్లో జరిగింది. ప్రభుత్వ నిబంధనలు అనుసరించి అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వాలని కలెక్టరు చెప్పారు. నూతనంగా ఏర్పడిన బాపట్ల జిల్లాలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా నుంచి 264 దరఖాస్తులు వచ్చాయన్నారు. ధవీకరణ పత్రాలు క్షుణ్ణంగా పరిశీలించిన తదుపరి అర్హులను గుర్తించామన్నారు. జిఓ నెం. 38ని అనుసరించి జిల్లా కమిటీ పలు నిర్ణయాలు తీసుకుందని కలెక్టరు వివరించారు. తొలి విడతలో ప్రింట్ మీడియా నుంచి 125 మందికి, ఎలక్ట్రానిక్ మీడియా నుంచి 82 మంది ప్రతినిధులకు అక్రెడిటేషన్లు జారీ చేస్తున్నట్లు కలెక్టరు ప్రకటించారు. అక్రెడిటేషన్లు పొందిన

అక్రిడిటేషన్ సమావేశంలో పాల్గొన్న కలెక్టర్, అధికారులు

మీడియా వారికి బస్‌పాసులు అందజేస్తామని అన్నారు. బాపట్ల జిల్లాగా ఏర్పడిన నేపథ్యంలో జిల్లాలోని మీడియా ప్రతినిధులకు ఉమ్మడి జిల్లాలో ప్రయాణించేందుకు బస్ పాస్ పరిమితులు ఉంటాయని తెలిపారు. అలాగే నిబంధనలు అనుసరించి చిన్న, మధ్యతరహా పత్రికలకు త్వరలో అక్రెడిటేషన్లు ఇచ్చేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టరు ఆదేశించారు. గతంలో మాదిరిగా రైల్వే పాసులు మంజూరు చేయించాలని కమిటీలోని మీడియా ప్రతినిధులు కలెక్టరు దృష్టికి తెచ్చారు. పూర్వం మాదిరిగానే మీడియా ప్రతినిధులకు రైల్వే పాసులు ఇవ్వాలని కమిటీ ఏకగ్రీవంగా తీర్మానిస్తూ రైల్వే శాఖకు ప్రతిపాదనలు పంపాలని కలెక్టరు తెలిపారు. సమావేశంలో సమాచార మరియు పౌర సంబంధాల శాఖ సహాయ సంచాలకులు కె సుభాషిణి, కమిటీ సభ్యులైన వైద్య ఆరోగ్య శాఖాధికారిణి ఎస్ విజయమ్మ, గృహ నిర్మాణ శాఖ అధికారి ప్రసాద్, రైల్వేశాఖ బాపట్ల స్టేషన్ మేనేజర్ కె మీనా, చీఫ్ బుకింగ్ సూపర్‌వైజర్ ఏడుకొండలరావు, ఆర్‌టిసి డిఎమ్ టి శ్రీనివాసరావు, కార్మిక శాఖ అధికారి రామకృష్ణ, డివిజనల్ పౌర సంబంధాల అధికారి టి మోహన్ రాజు, పౌర సంబంధాల అధికారి కె కిరణ్ కుమార్, మీడియా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న హెచ్‌ఎం అల్లం శేషాచల ఝాన్సీవాణి

పేటేరు హైస్కూల్ హెచ్‌ఎంగా ఝాన్సీ వాణి

ప్రజాశక్తి-రేపల్లె

ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు విద్యా బోధన అందించి వారు ఉన్నతంగా ఎదగడానికి ప్రభుత్వ ఉపాధ్యాయులు నిరంతరం కృషి చేస్తారని పేటేరు జిల్లా పరిషత్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు అల్లం శేషాచల ఝాన్సీ వాణి అన్నారు. చుండూరు మండలం యడ్లపల్లి హైస్కూల్లో హెచ్‌ఎంగా విధులు నిర్వహిస్తూ ప్రభుత్వ ఉపాధ్యాయులకు నిర్వహించిన సాధారణ బదిలీలలో భాగంగా పేటేరు జిల్లా పరిషత్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలుగా ఆమె బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమెను ఉపాధ్యాయులు అభినందించారు.

బాధితుడికి వ్యక్తికి చెక్కును అందిస్తున్న రోటరీ అధ్యక్షులు, వైద్యులు

కేన్సర్ బాధితుడికి రోటరీ సాయం

ప్రజాశక్తి-అద్దంకి

కేన్సర్ వ్యాధితో బాధపడుతున్న గ్రామీణ ఆర్‌ఎంపి తాళ్లూరి సత్యనారాయణకు శుక్రవారం రోటరీ క్లబ్ ఆఫ్ సింగరకొండ వారి ఆధ్వర్యంలో 40 వేల రూపాయల చెక్కును అందజేశారు. రోటరీ చార్టర్ ప్రెసిడెంట్ చదలవాడ ఫణీంద్రబాబు ఆర్థిక సాయం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ సందిరెడ్డి శ్రీనివాసరావు, తమ్మన శ్రీనివాసరావు సభ్యులు చుండూరి మురళీ సుధాకరరావు చప్పిడి వీరయ్య, నర్రా శ్రీలక్ష్మి, కొల్లా భువనేశ్వరి, కె సురేంద్ర, గంగాధర్, సుభాని పాల్గొన్నారు.

టీడీపీ వడ్డెర సాధికార కమిటీ రాష్ట్ర సభ్యులుగా బత్తుల గోపిరాజు

ప్రజాశక్తి-రేపల్లె

తెలుగుదేశం పార్టీ బీసి సాధికార వడ్డెర కుల సాధికార కమిటీ రాష్ట్ర సభ్యులుగా పట్టణంలోని 13వ వార్డుకు చెందిన బత్తుల గోపిరాజు నియమితులయ్యారు. ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ ఆదేశాల మేరకు టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు బత్తుల గోపిరాజును నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా గోపిరాజు మాట్లాడుతూ వడ్డెర సాధికార కమిటీ రాష్ట్ర సభ్యులుగా నియమించినందుకు ఎమ్మెల్యే సత్యప్రసాద్‌కు కృతజ్ఞతలు తెలిపారు. తెలుగుదేశం పార్టీ వల్లే రాష్ట్రంలో బిసిలకు గుర్తింపు వచ్చిందని అన్నారు. తెలుగుదేశం జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు మహానాడులో అందరికీ లబ్ధి చేకూరేలా ప్రవేశపెట్టిన ముందస్తు మేనిఫెస్టోలో బిసిల రక్షణ కోసం ఒక చట్టం తీసుకొస్తామని ప్రకటించటం అభినందనీయమని అన్నారు. బిసిల రక్షణ చట్టం గురించి వాడవాడలా ప్రచారం చేసేందుకు త్వరలో ప్రణాళికాబద్ధంగా అన్ని గ్రామాలలో పర్యటిస్తామని తెలిపారు.

జూదరులు అరెస్టు

ప్రజాశక్తి-కంభం రూరల్

మండల పరిధిలోని కంభం చెరువుకు వెళ్లే రహదారిలో అరటి తోటల మధ్య పేకాట శిబిరంపై దాడులు నిర్వహించి ఇద్దరు జూదరులను అరెస్టు చేసినట్లు ఎస్ఐ వి నాగమమల్లేశ్వరరావు తెలిపారు. నిందితుల వద్ద నుచి రూ.9,700 నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు. ఈ దాడుల్లో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

సిండికేట్ వీవర్స్ కాలనీలో గ్రూపు మీటింగ్ ఏర్పాటు చేసి కరపత్ర ప్రచారం నిర్వహిస్తున్న చేనేత కార్మిక సంఘం నాయకులు

చేనేతల ధర్నాను జయప్రదం చేయాలి

చేనేత ఐక్య కార్యాచరణ కమిటీ

ప్రజాశక్తి-చీరాల

చేనేతలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా ఈ నెల 19న జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద చేపట్టిన ధర్నాను జయప్రదం చేయాలని చేనేత ఐక్య కార్యాచరణ కమిటీ నాయకులు పేర్కొన్నారు. సిండికేట్ వీవర్స్ కాలనీలో గ్రూపు మీటింగ్ నిర్వహించి కరపత్ర ప్రచారం చేశారు. ఈ సందర్భంగా కమిటీ నాయకులు పలువురు మాట్లాడుతూ చేనేత నిల్వలు కొనుగోలు చేయాలని, 11 రకాల చేనేత రిజర్వేషన్ పటిష్టంగా అమలు చేయాలని, జిఎస్టి ఎత్తివేయాలని, రాష్ట్రవ్యాప్తంగా జరిగే ధర్నాలో భాగంగా బాపట్ల కలెక్టర్ కార్యాలయం వద్ద చేపట్టిన ధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కావున పెద్ద సంఖ్యలో చేనేత కార్మికులు ధర్నాకు తరలిరావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం నుంచి పి కొండయ్య, చేనేత జన సమాఖ్య నాయకులు దేవన వీర నాగేశ్వరరావు, జాతీయ చేనేత ఐక్య సంఘం శిలం వెంకటేశ్వర్లు, కొప్పురంగారావు ఏ కోటేశ్వరరావు, ఏ శివ, నందిగుంట శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు, భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.



బాపట్ల ఎమ్మెల్యే కోన రఘుపతి నుంచి ప్రోత్సాహకాలు అందుకుంటున్న విద్యార్థులు

'జగనన్న ఆణిముత్యాలు' విద్యార్థులకు వరం

ప్రజాశక్తి-పిట్టలవానిపాలెం

మండలంలోని ఛందోలు గ్రామంలో గల నీలి బంగారయ్య ఉన్నత పాఠశాలలో పాఠశాల స్థాయిలో జగనన్న ఆణిముత్యాల కార్యక్రమంలో పాఠశాల స్థాయి, బాపట్ల నియోజకవర్గ స్థాయిలో పదో తరగతి-2023లో ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించారు. ఈ సందర్భంగా చిన్నారులైన షేక్ ఖదిర, షేక్ జాస్మిన్‌లకు ప్రభుత్వ బహుమానం పాఠశాల స్థాయిలో 3000 రూపాయలు, 2 వేల రూపాయలు విద్యార్థులకు రహదారుల డైరెక్టర్ షేక్ హుస్సేన్, గ్రామ పెద్దలు మున్నీరు విద్యార్థులకు అందజేశారు. బాపట్ల నియోజకవర్గ స్థాయిలో జగనన్న ఆణిముత్యాల కార్యక్రమం బాపట్లలోని మునిసిపల్ హైస్కూల్‌లో గురువారం జరిగింది. ఈ కార్యక్రమంలో బాపట్ల నియోజకవర్గంలో ప్రథమ బహుమతి పొందిన షేక్ ఖజీరాకు రూ.15,000, ద్వితీయ బహుమతి పొందిన షేక్ జాస్మిన్‌కు రూ.10,000 శాసనసభ్యులు కోన రఘుపతి, ఆర్‌డిఓ సన్మానించి అందజేశారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి రహదారుల శాఖ డైరెక్టర్ హుస్సేన్ మాట్లాడుతూ చిన్న నాటి నుంచి విద్యార్థులు చదువుపై శ్రద్ధ చూపాలని అన్నారు. మనం సాధించింది పాఠశాలలకు, తల్లిదండ్రులకు మంచి కీర్తిని తెచ్చి పెడుతుందని అన్నారు. జగనన్న ప్రభుత్వంలో ఇలాంటి ప్రోత్సాహకాలు అందించటం ప్రథమమని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కె మురళీధర్ పాల్గొన్నారు.

మినీ మేనిఫెస్టోను ప్రజలకు వివరించండి

అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్

ప్రజాశక్తి-అద్దంకి

మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రకటించిన ముందస్తు మినీ మేనిఫెస్టోను ఇంటింటికీ వెళ్లి ప్రజలకు వివరించాలని అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ టిడిపి నాయకులకు, కార్యకర్తలకు సూచించారు. అద్దంకి పట్టణంలోని పోతురాజుగండిలోగల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం వెంపరాల, ఉప్పలపాడు, మైలవరం, చిన్నకొత్తల్లి, గోవాడ, చక్రాయ పాలెం, గోపాలపురం, సింగరకొండపాలెం గ్రామాల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ హాజరయ్యారు. అనంతరం గ్రామా ల్లోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు, ఉప్పలపాడు, వెంపరాల, మైలవరం, గోవాడ గ్రామాల రోడ్లు అధ్వానంగా ఉన్నాయని పలువురు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ గత ఎన్నికలకు ముందు అనేక మోసపూరిత వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం గత రెండున్నరేళ్లుగా ప్రజలపై అనేక భారాలు మోపుతూ ఇబ్బందులకు

టిడిపి నాయకులు, కార్యకర్తలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్

గురిచేస్తోందని అన్నారు. గత నాలుగేళ్ల కాలంలో రోడ్లపై ఎక్కడా తట్టెడు మట్టివేసిన పాపానపోలేదని ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. నాలుగేళ్ల కాలంలో విద్యుత్ చార్జీలు 8సార్లు పెంచి రికార్డు సృష్టించారని ఎద్దేవా చేశారు. ఉప్పలపాడు గ్రామంలో 15 కోట్ల 56 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మించదలచిన ఎత్తిపోతల పథకానికి శంకుస్థాపన చేసి 4సంవత్సరాలు పూర్తైనా ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉందని విమర్శించారు. పథకం పూర్తయినట్లయితే ఉప్పలపాడు ఎత్తిపోతల పథకం ఆయకట్టు కింద మైలవరం, ఉప్పలపాడు గ్రామాల్లోని రైతులకు చెందిన సుమారు 2,500 ఎకరాలకు సాగునీరు అంది సస్యశ్యామలంగా ఉండేదని అన్నారు. టిడిపి వ్యవసాయ రంగానికి మొదటి ప్రాధాన్యం ఇచ్చిందని, ఎత్తిపోతల పథకాల ద్వారా రైతులు ఎదుర్కొంటున్న సాగునీటి వ్యథలు శాశ్వతంగా తొలగిపోవాలనే తలంపుతో నారా చంద్రబాబు నాయుడు సహకారంతో ఉప్పలపాడు ఎత్తిపోతల పథకం నిర్మాణానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. రైతులందరూ పాడి పంటలతో, సుఖ సంతోషాలతో, ఆనందంగా ఉండాలన్నదే టిడిపి ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ఉప్పలపాడు ఎత్తిపోతల పథకం పూర్తిచేసి రైతులకు అంకితం చేస్తామన్నారు. రోడ్లను యుద్ధప్రాతిపదికన పూర్తి చేస్తామని తెలిపారు. రాష్ట్రంలో అరాచక పాలన పోవాలని రాష్ట్రానికి మంచి రోజులు రావాలని, చంద్రబాబు నాయుడు తిరిగి ముఖ్యమంత్రి కావాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నా రన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు, కార్యకర్తలు, క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్‌ఛార్జులు తదితరులు పాల్గొన్నారు.

'ఉపాధి'లో మేట్లను కొనసాగించాలి

ప్రజాశక్తి-సంతనూతలపాడు

ఉపాధి పనుల్లో మేట్లను కొనసాగించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు నెరుసుల వెంకటేశ్వర్లు తెలిపారు. మండల పరిధిలోని గురువారెడ్డి పాలెం గ్రామంలో నిర్వహిస్తున్న ఉపాధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కూలీలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఉపాధి హామీ చట్టానికి కేంద్ర బిజెపి ప్రభుత్వం నిధులను తగ్గించే కుట్రలో భాగంలోని ఉపాధి మేట్లను రద్దు చేసినట్లు తెలిపారు. గ్రామీణ పేదలకు పనులు లేని కాలంలో కొద్దిగా కడుపు నింపుతున్న ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తున్నట్లు తెలిపారు. ఉపాధి హామీ చట్టాన్ని కాపాడుకోవాల్సి బాధ్యత అందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం స్థానిక నాయకులు పి.ఆనందరావు, కె.బాలకోటయ్య ఉపాధి కూలీలు పాల్గొన్నారు. **హనుమంతునిపాడు :** ఉపాధి హామీ చట్టం కూలీలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఎపి వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఎపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బడుగు వెంకటేశ్వర్లు శుక్రవారం కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి కూలీలకు రోజు వేతనం రూ.600 చెల్లించాలని డిమాండ్ చేశారు. పని ప్రదేశాలలో మౌలిక వసతులు కల్పించాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కూలీలను వడదెబ్బల నుంచిఎండ తీవ్రత నుంచి కాపాడేందుకు మజ్జిగ, మంచినీళ్లు, టెంట్లు ఏర్పాటు చేయాలన్నారు. గడ్డపార, తట్టలు, చలక కపారలు, పనిముట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉపాధి కూలీల సమస్యల పరిష్కారం కోసం జరిగే పోరాటంలో కూలీలందరూ భాగస్వాములు కావాలని విజ్ఞప్తిచేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధి కూలీల సంఘం నాయకులు కత్తి ముత్తయ్య, నాగులూరు వెంకటేశ్వర్లు, గూడూరు కొండయ్య, ఏసోబు, రమేష్ తదితరులు పాల్గొన్నారు. **కొండపి :** ఉపాధి పనిచేస్తున్న కూలీలకు వేతన బకాయిలు వెంటనే విడుదల చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కెజి. మస్తాన్ కోరారు. మండల పరిధిలోని పెరిదేపి, గోగినేనివారిపాలెం గ్రామాలలో నిర్వహిస్తున్న ఉపాధి పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కూలీలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. నాలుగు వారాలుగా వేతనాలు ఇవ్వలేదని, ఇలాగైతే తాము ఎలా బతకాలని కూలీలు ఈ సందర్భంగా మస్తాన్ దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా మస్తాన్ మాట్లాడుతూ ఉపాధి చట్టాన్ని నిర్వీర్యం చేసేందుకు మోడీ ప్రభుత్వం కుట్రలు చేస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగా కూలీలకు సక్రమంగా వేతనాలు ఇవ్వడం లేదని తెలిపారు. ఉపాధి కూలీల సమస్యల పరిష్కారం కోసం ఈనెల 24న కలెక్టరేట్ వద్ద నిర్వహిస్తున్న ధర్నాలో కూలీలందరూ పాల్గొని జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు, ఉపాధికూలీలు పాల్గొన్నారు.

సంతనూతలపాడులో కూలీలతో మాట్లాడుతున్న నెరుసుల

కొండపిలో కూలీలతో మాట్లాడుతున్న కెజి.మస్తాన్

కరపత్రాలను ఆవిష్కరిస్తున్న నాయకులు

హామీలు అమలు చేయాలని ధర్నా

ప్రజాశక్తి-చీమకుర్తి

ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి గత ఎన్నికల సందర్భంగా మున్సిపల్ కార్మికులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని కోరుతూ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో శుక్రవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు పూసపాటి వెంకటరావు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేస్తామని ఇచ్చిన హామీని నెరవేర్చాలన్నారు. జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో అనేకసార్లు ఫోన్లు చేసి పర్మినెంట్ విషయమై అడిగితే అది రాజకీయ వాగ్దానం అంటున్నారన్నారు. జగనన్నకు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు గుర్తు కొచ్చే కార్మికులు అధికారంలోకి వచ్చాక గుర్తుకు రాలేదన్నారు. వైసిపి ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే పర్మినెంట్ చేస్తామన్న హామీని ,ఇతర హామీలను అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షుడు అత్యాల ఏసోబు, యూనియన్ జిల్లా నాయకులు ఇట్టా నాగయ్య, కోటేశ్వరరావు, పట్టణ నాయకులు పిచ్చమ్మ, రమణ, ఏడుకొండలు, గోవింద్, శివ, విజయ్, నరసింహారావు, బ్రహ్మయ్య, పిచ్చయ్య, కార్మికులు పాల్గొన్నారు.

ధర్నా నిర్వహిస్తున్న కార్మికులు

మెరుగైన వైద్య సేవలే లక్ష్యం

ప్రజాశక్తి-పొదిలి

పొదిలిలోని ఉడుముల హాస్పిటల్‌లో ఆరోగ్యశ్రీ పథకం గుర్తించబడిన వ్యాధులకు కార్పొరేట్ స్థాయి వైద్యం ఉచితంగా అందించనున్నట్లు హాస్పిటల్ డైరెక్టర్ మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాస రెడ్డి, డాక్టర్ ఎస్‌వి. గీతికా రెడ్డి తెలిపారు. హాస్పిటల్ డాక్టర్ జీవన్‌రెడ్డి పరిచయ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ పేదలకు అన్ని రకాల వైద్యసేవలు అందించే లక్ష్యంతోనే మంచి అనుభవం కలిగిన డాక్టర్ ఇల్లూరి జీవన్ రెడ్డి జనరల్ మెడిసిన్ విభాగానికి నియమించినట్లు తెలిపారు. డాక్టర్ ఇల్లూరి జీవన్ రెడ్డి మాట్లాడుతూ రక్త హీనత, మలేరియా, డెంగ్యూ, టైఫాయిడ్, విరేచనాలు, వాంతులు, థైరాయిడ్, బిపి, చక్కర వ్యాధి (షుగర్), కిడ్నీ సంబంధిత వ్యాధులు, కీళ్ళవాతం, మూర్ఛ (ఫిట్స్), దగ్గు, నెమ్ము, ఆయాసం, కడుపు నొప్పి, అన్ని రకాల కామెర్లు, గ్యాస్ ట్రబుల్, పాము కాటు, తేలుకాటు, పాయిజనింగ్ కేసులను అన్నివేళలా చూడబడునని తెలిపారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ వైద్యులు, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఉడుముల వైద్యశాల డైరెక్టర్లు

పేదల సంక్షేమానికి కృషి : బూచేపల్లి

ప్రజాశక్తి-చీమకుర్తి

ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పేదల సంక్షేమానికి కృషి చేస్తున్నట్లు జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ తెలిపారు. మండల పరిధిలోని మువ్వావారిపాలెంలో ఎమ్మెల్యే టిజెఆర్.సుధాకరబాబు కలిసి బూచేపల్లి వెంకాయమ్మ గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకాయమ్మ ఇంటింటికీ తిరిగి ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ నవరత్నాలు పథకాలు పేద, మధ్యతరగతి వర్గాల ప్రజలకు వరప్రసాదమని తెలిపారు. సంక్షేమ పథకాలను అందరూ సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి వేమా శ్రీనివాసరావు, ఎంపిపి యద్దనపూడి శ్రీనివాసరావు, వైసిపి మండల కన్వీనర్ పమిడి వెంకటేశ్వర్లు, మున్సిపల్ ఛైర్మన్ చల్లా అంకులు, వైసిపి నాయకులు బొడ్డు కోటేశ్వరరావు, రమేష్ తదితరులు పాల్గొన్నారు. **జరుగుమల్లి :** పేదల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని వైసిపి కొండపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి వరికూటి అశోక్‌బాబు తెలిపారు. మండల పరిధిలోని కె.బిట్రగుంట గ్రామంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అశోక్‌బాబు ఇంటింటికీ వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. అదేవిధంగా ప్రజల సమస్యలు అడిగి తెలు సుకున్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు కొమ్మలపాటి మధు, తాటికొండ రామ చంద్రరావు, కుండా చెంచిరెడ్డి, బల్లాల అనీల్ కుమార్‌రెడ్డి,


ప్రభుత్వ పథకాల గురించి వివరిస్తున్న బూచేపల్లి

జరుగుల్లిలో వృద్ధురాలితో మాట్లాడుతున్న అశోక్‌బాబు

పుస్తకాలు అందజేత

ప్రజాశక్తి -సిఎస్ పురం రూరల్

విద్యాభివృద్ధికి రవివర్మ సహకారం అభినందనీయమని ఎస్ఐ అనిల్ కుమార్, సి.నాగులవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కుమారి తెలిపారు. మండల పరిధిలోని చింతపూడు గ్రామానికి చెందిన గుంటిమడుగు రవివర్మ వ్యాపార రీత్యా బెంగళూరులో నివాసముంటున్నారు. ఆయన సహకారంతో సి.నాగులవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల, చింతపూడు, కోమటి గుంట ప్రాథమిక పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్న 330 మంది విద్యార్థులకు శుక్రవారం రాతపుస్తకాలు, పలకలు, పెన్నులు, జామెంట్రీ బాక్సులు, కాపీరైట్ పుస్తకాలు శుక్రవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో దాత రవివర్మ, సర్పంచి ముప్పాళ్ళ వసంతరాజు, ఆయా పాఠశాల ప్రధానో పాధ్యాయులు కుమారి, శ్రీనివాసరాజు, సత్యవతి, రవీంద్ర, కిరణ్ కుమార్ రాజు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ కార్యాలయంలో తనిఖీ

ప్రజాశక్తి-సింగరాయకొండ

సింగరాయకొండలోని విద్యుత్‌శాఖ కార్యాలయాన్ని డివిజనల్ ఇంజినీర్ వీరయ్య శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పలు రికార్డులను పరిశీలించారు. రికార్డులు సక్రమంగా ఉంచాలన్నారు. విద్యుత్ సమస్యలు రాకుండా చూడాలని సూచించారు. సమస్య వస్తే సిబ్బంది ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎడిఇ యుగంధర్, ఎఇ సాంబశివరావు, రవిచంద్ర తదితరులు పాల్గొన్నారు.

తహశీల్దారుకు సన్మానం

ప్రజాశక్తి-పొదిలి

పొదిలి తహశీల్దారుగా బాధ్యతలు చేపట్టిన అశోక్ వర్ధన్ రెడ్డిని వైసిపి నాయకులు శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిసి దుశ్శాలువా, పూలమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ హనీమూన్ శ్రీనివాసరెడ్డి, వైసిపి జిల్లా కార్యదర్శి గోలమారి చెన్నారెడ్డి,జాకీర్ తదితరులు పాల్గొన్నారు.

నియామక పత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే మద్దిశెట్టి

ఉద్యోగాల్లో రాణించాలి

ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్

ప్రజాశక్తి-దర్శి

నైపుణ్యాభివృద్ధి సంస్థ ద్వారా ఉద్యోగాలు పొందిన యువతీయువకులు ఉద్యోగంలో రాణించి ఉన్నత స్థాయికి ఎదగాలని ఎమ్మెల్యే డాక్టర్ మద్దిశెట్టి వేణుగోపాల్ తెలిపారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ మరియు స్కిల్ హబ్ ద్వారా శిక్షణ పొంది ఉద్యోగాలకు ఎంపికైన యువతీ యువకులకు నియామక పత్రాలు ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్ శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నిరుద్యోగులైన యువతీ, యువకులు ఆత్మస్థైర్యంతో క్రమశిక్షణతో ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధికల్పనాధికారి భరద్వాజ, ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్ సావిత్రి, జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి లోకనాథం, ఎఎంసి ఛైర్మన్ వైవి.సుబ్బయ్య, నగేష్, సురేష్, శ్రీనివాసాచారి పాల్గొన్నారు. దర్శి-4,8 గ్రామసచివాలయ పరిధిలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్ ఇంటింటికి తిరిగి ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. అనంతరం ఎంపీ నిధులతో 24 వార్డు కౌన్సిలరు విసిరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వాటర్ ట్యాంక్‌ను ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

భూ సర్వే వేగవంతం : తహశీల్దారు

సిఎస్.పురం: భూసర్వేను వేగవంతం చేయాలని తహశీల్దారు షేక్ నాగుల మీరా తెలిపారు. రెవెన్యూ కార్యాలయంలో విఆర్ఒలతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దారు మాట్లాడుతూ భూసర్వే వేగవంతంగా నిర్వహించడంలో సిబ్బంది ప్రధాన పాత్ర పోషించాలన్నారు. భూసమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు.. విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ మధు, రెవెన్యూ సిబ్బంది, సర్వేయర్లు పాల్గొన్నారు.

నేడు అంకాలమ్మ తిరునాళ్ల

కొనకనమిట్ల : కొనకనమిట్లలో కొలువైయున్న అంకాలేశ్వరి తిరునాళ్ల నేడు వైభవంగా నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ఆలయాన్ని వివిధ రంగులతో సుందర్భంగా తీర్చిదిద్దారు. విద్యుత్ తోరణాలతో ముస్తాబు చేశారు. తిరునాళ్ల సందర్భంగా వైసిపి, టిడిపి ఆధ్వర్యంలో రెండు ప్రభలు ఏర్పాటు చేస్తున్నారు. ప్రభలపై పాటకచ్చేరీలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు నిర్వ హకులు తెలిపారు. తిరునాళ్లకు జడ్పి చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మను వైసిపి నాయకులు శుక్రవారం ఆహ్వానించారు. వెంకాయమ్మను ఆహ్వానించిన వారిలో జడ్‌పిటిసి అక్కిదాసరి ఏడుకొండలు, ఎంపిపి మోరబోయిన మురళీకృష్ణ, మాజీ సర్పంచి పునుగోటి కొండారెడ్డి, వైసిపి నాయకులు కల్లం దిబ్బారెడ్డి, సూరవరపు పెద్దవెంకటరెడ్డి తదితరులు ఉన్నారు.

జగనన్న విద్యాకానుక పంపిణీ

పెద్దారవీడు : మండల పరిధిలోని సుంకేసుల ప్రాథమిక స్పెషల్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు జగనన్న విద్యా కానుక కిట్లు శుక్రవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల సంఘం మండల ఉపాధ్యక్షుడు, సుంకేసుల సర్పంచి గుడ్డెపోగు రమేష్, పాఠశాల ప్రధానోపాధ్యా యుడు దారివేముల వినోద్‌శాస్త్రి, పాఠశాల పేరంట్ కమిటీ వైస్ చైర్మన్ తంగిరాల మార్తమ్మ, వైసిపి నాయకులు గుడ్డెపోగు వెంకటసుబ్బయ్య, గుర్రం ముత్యాలయ్య, యాకోబు, తంగిరాల పెద్దహనుమయ్య జి.చందు, బి.రవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. **పొదిలి :** మండల పరిధిలోని పోతవరం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు జగనన్న విద్యా కానుక కిట్లను పొదిలి నగర పంచాయతీ బిసి సెల్ అధ్యక్షుడు పులగొర్ల శ్రీనివాసులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఎస్ఎంసి చైర్మన్ మైలా మల్లేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

వెంకటేశ్వర్లుకు పరామర్శ

సిఎస్ పురం రూరల్ : వైసిపి మండల మాజీ అధ్యక్షుడు కొండ్రాజు వెంకటేశ్వర్లు గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందుతున్నాడు. ఈ విషయం గురించి తెలుసుకున్న రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ చింతల చెరువు సత్యనారాయణ రెడ్డి శుక్రవారం కొండ్రాజు వెంకటేశ్వరును పరామర్శించారు ఈ కార్యక్రమంలో మన్నేపల్లి పెద్దన్న, ఉప్పలపాడు సర్పంచి ఎంబడి ప్రవీణ్ కుమార్, వైసిపి జిల్లా సంయుక్త కార్యదర్శి పాలకొల్లు వెంకటేశ్వర రెడ్డి, సింగల్ విండో డైరెక్టర్ వాడ లక్ష్మిరెడ్డి, పామూరు వైసిపి నాయకులు అంబటి కొండారెడ్డి, ముడుమాల వసంత రెడ్డి పాల్గొన్నారు

గృహ నిర్మాణాలపై సమీక్ష

కొత్తపట్నం : కొత్తపట్నం మండలం అల్లూరు గ్రామ పంచాయతీ పరిధిలోని అరుంధతి కాలనీలో శుక్రవారం హౌసింగ్ డే నిర్వహించారు. అందులో భాగంగా జగనన్న కాలనీ లేఅవుట్ లబ్ధిదారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ప్రత్యేక అధికారి జి.అర్చన మాట్లాడుతూ అల్లూరు -2 జగనన్న కాలనీ లేఅవుట్‌లో 122 మంది లబ్ధిదారులను పట్టాలు మంజూరు చేసినట్లు తెలిపారు. అందులో ఇప్పటికీ 70 మంది గృహ నిర్మాణాలు ప్రారంభించలేదని తెలిపారు. 52 మంది గృహ నిర్మాణాలు ప్రారంభించగా అవి వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఒ పి సుజాత , హౌసింగ్ ఎఇ నాంచార్లురెడ్డి , ఎపిఎం రజియా సుల్తానా, పంచాయతీ కార్యదర్శులు రామారావు , హిమబిందు , విఆర్ఒ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

యువతి ఆత్మహత్యకు కారణమైన

నిందితులను అరెస్టు చేయాలని ధర్నా

ధర్నా నిర్వహిస్తున్న మృతురాలి బంధువులు

ఎస్ఐతో మాట్లాడుతున్న సబ్‌కలెక్టర్ సేతు మాధవన్

ప్రజాశక్తి-కొనకనమిట్ల

రమ్య ఆత్మహత్యకు కారణమైన నిందితులను వెంటనే అరెస్టు చేయాలని కోరుతూ స్థానిక బస్టాండు సెంటర్‌లో ప్రజాసంఘాలు, మృతురాలి బంధువులు శుక్రవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజాసంఘాల నాయకులు, మృతురాలి బంధువులు మాట్లాడుతూ కొనకనమిట్ల మండలం చిన్నారికట్ల గ్రామానికి చెందిన చిరుగూరి రమ్య గత నెల 27న ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారు. రమ్య ఆత్మహత్యకు కారణమైన నిందితులను అరెస్టు చేయాలని పలుమార్లు ఎస్ఐ దీపికకు విన్నవించుకున్నట్లు తెలిపారు. అయినప్పటికీ ఎస్ఐ దీపిక నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్లు తెలిపారు. నిందితులను పోలీస్‌స్టేషన్‌కు పిలిపించుకొని వారి వద్ద నుంచి ముడుపులు తీసుకొని మర్యాదలు చేస్తున్నట్లు తెలిపారు. దళితుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ఎస్ఐ కె.దీపికను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ధర్నా కారణంగా రహదారిపై రాకపోకలు నిలిచిపోయాయి. అదే సమయంలో మార్కాపురం నుంచి ఒంగోలు వెళ్తున్న మార్కాపురం సబ్‌కలెక్టర్ సేతుమాధవన్ ఆందోళన కారుల వద్దకు వచ్చి వారిలో మాట్లాడారు. ధర్నా నిర్వహించడానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. జాతీయ రోడ్డుపై ధర్నా చేస్తుంటే మీరేమి చేస్తున్నారని ఎస్ఐ కె.దీపిక, తహశీల్దారు ప్రవీణ్‌కుమార్‌పై సబ్‌కలెక్టర్ మండిపడ్డారు. నిందితులను 20 రోజులుగా అరెస్టు చేయకపోవడం ఏమిటని ఎస్ఐని ప్రశ్నించారు. నిందితులను వెంటనే అరెస్టు చేయాలని సూచించారు. అనంతరం మృతురాలి బంధులు, ప్రజాసంఘాల నాయకులతో సబ్‌కలెక్టర్ మాట్లాడారు. నిందితులను రెండు రోజుల్లో అరెస్టు చేస్తారని హామీ ఇచ్చారు. దీంతో వారు ధర్నా విరమించారు. అనంతరం రెవెన్యూ కార్యాలయం వరకూ ర్యాలీగా వెళ్ళి తహశీల్దారు ప్రవీణ్‌కుమార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రెండు రోజుల్లో నిందితులను అరెస్టు చేయకపోతే తహశీల్దారు కార్యాలయం ఎదుట ధర్నా తెలిపారు. ఈ కార్యక్రమంలో సంద్రపాటి కాలేబ్‌మాదిగ, జె. నాగయ్య, ఎంఆర్‌పిఎస్ నాయకులు, రయ్య బంధువులు పాల్గొన్నారు.

విద్యార్థుల బంగారు భవిష్యత్‌కు కృషి

వైసిపి కొండపి నియోజక వర్గ ఇన్‌ఛార్జి వరికూటి అశోక్‌బాబు

విద్యార్థులను సత్కరిస్తున్న అశోక్‌బాబు

ప్రజాశక్తి-జరుగుమల్లి

పేద విద్యార్థులకు బంగారు భవిష్యత్ కల్పించేందుకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్ కృషి చేస్తున్నట్లు వైసిపి నియోజక వర్గ ఇన్‌ఛార్జి వరికూటి అశోక్‌బాబు తెలిపారు. మండల పరిధిలోని కె.బిట్రగుంట కె.ఇబివి పాఠశాలలో జగనన్న ఆణిముత్యాలు అవార్డుల ప్రదానోత్సవాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అశోక్‌బాబు మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగంలో అనేక మార్పులు తీసుకొచ్చినట్లు తెలిపారు. పేద విద్యార్థులకు కార్పొరేట్ స్థాయిలో విద్యనందించేందుకు సిఎం కృషి చేస్తున్నట్లు తెలిపారు. నాడు-నేడు పథకం ద్వారా ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మారినట్లు తెలిపారు. అనంతరం 10వ తరగతి పరీక్షల్లో నియోజకవర్గ స్థాయిలో అత్యధిక మార్కులు సాధించిన కామేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినులు మల్లెల పరిమళ (576), దాచర్ల తేజస్వి (576)కి ఒక్కొరికి రూ.15,000, ద్వితీయ స్థానంలో నిలిచి పొన్నలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని పాలడుగు వైజయంతి (572)కి రూ.10,000, తృతీయ స్థానంలో నిలిచిన పచ్చవ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినులు నేరెళ్ళ శ్రీరామ్, కార్నాటి జ్యోతి,శ్రీ దేవ హర్షిణికి ఒక్కొక్కరికి రూ.5 వేల వంతున నగదు, షీల్డ్, సర్టిఫికెట్, మెడల్ అందజేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒ బత్తల నాగేంద్ర వదన్, కెజివిబి ప్రత్యేక అధికారి స్రవంతి కె.బిట్రగుంట సర్పంచి వై.నాగరాజ్యం, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

లియాఖత్‌ను పరామర్శిస్తున్న డాక్టర్ వెంకయ్య, డాక్టర్ అశోక్‌రెడ్డి

లియాఖత్‌కు పరామర్శ

ప్రజాశక్తి-సింగరాయకొండ

వైసిపి రాష్ట్ర మైనార్టీ సెల్ నాయకులు, కొండపి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ షేక్ లియాఖత్ ఇటీవల కాలుకు శస్త్ర చికిత్స చేయించుకున్నాడు. ప్రస్తుతం ఇంటివద్దే విశ్రాంతి తీసుకుంటున్నాడు. అందులో భాగంగా పిడిసిసి బ్యాంక్ చైర్మన్ డాక్టర్ మాదాసి వెంకయ్య, వైసిపి వైద్య విభాగం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ బత్తుల అశోక్‌కుమార్‌రెడ్డి తదితరులు శుక్రవారం లియాఖత్‌ను పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. లియాఖత్‌ను పరామర్శించిన వారిలో షేక్ ఇస్మాయిల్, శీలం రాము, రాపూరి ప్రభావతి, చుక్కా కిరణ్‌కుమార్, చొప్పర వెంకన్న, షేక్ మున్నా తదితరులు ఉన్నారు.

ఉద్యానవన పంటలకు నీటి ఖర్చులు చెల్లించాలి

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

ఉద్యానవన పంటలకు ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరాకు అయ్యే ఖర్చును ప్రభుత్వమే భరించాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు దేవుండ్ల శ్రీనివాస్ డిమాండ్ చేశారు.స్థానిక సిపిఐ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. పశ్చిమ ప్రకాశంలో ప్రజలు కరువుతో అల్లాడుతున్నారు. వెయ్యి అడుగుల లోతు బోరుబావి తవ్వినా నీరు పడటం లేదన్నారు. ట్యాంకర్ల ద్వారా ప్రతి గ్రామానికి మంచినీటిని సరఫరా చేయాలన్నారు. రైతుల సమస్యల పరిష్కారం కోసం ఈనెల 24న తహశీల్దారు కార్యాలయం వద్ద నిర్వహిస్తున్న ధర్నాను జయప్రదం చేయాలన్నారు. ఈ సమావేశంలో రైతు సంఘం నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు బాణాల రామయ్య, మన్నే సాంబశివరావు, రైతు నాయకులు వెంకట శివయ్య, నక్కా తిరుపతయ్య పాల్గొన్నారు.

యూనిఫాం అందజేత

ప్రజాశక్తి-టంగుటూరు

మండల పరిధిలోని ఎం. నిడమలూరు ప్రాథమిక పాఠశాలలలో చదువుతున్న విద్యార్థులకు యూనిఫాం అందజేశారు. పాఠశాలలో పేరెంట్స్ కమిటీ సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యా కమిటీ చైర్మన్ పిడుగురాళ్ల సురేష్ బాబు మాట్లాడుతూ విద్యతోనే అభివద్ధి సాధ్యమన్నారు. విద్యార్థులందరూ క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలకు చేరాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థులకు సురేష్ బాబు చేతుల మీదుగా యూనిఫాం అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజ్యలక్ష్మి, ప్రవీణ్, విద్యా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

69 పొగాకు బేళ్ల తిరస్కరణ

ప్రజాశక్తి-కొండపి

కొండపిలోని పొగాలకు వేలం కేంద్రానికి ధర్మవరం, కోయవారిపాలెం, వెంకటకృష్ణాపురం, ముక్కొడిపాలెం, తాటాకులపాలెం గ్రామాలకు చెందిన రైతులు 873 బేళ్లను అమ్మకానికి తెచ్చారు. అందులో 804 బేళ్లు అమ్ముడు పోయాయి. వివిధ కారణాల చేత 69 బేళ్లను తిరస్కరించారు. కిలో పొగాకు అత్యధిక రూ.248, అత్యల్ప ధర రూ.150, సరాసరి రూ.233.15పైసలు పలికినట్లు వేలం నిర్వహణాదికారి ఎస్.రామారావు తెలిపారు. **టంగుటూరు :** స్థానిక కొండపి రోడ్డులోని పొగాకు వేలం కేంద్రానికి మండల పరిధిలోని ఎం.నిడమలూరు గ్రామ రైతులు 1,110 పొగాకు బేళ్లను శుక్రవారం అమ్మకానికి తెచ్చారు.అందులో 1,084 బేళ్లు అమ్ముడు పోయాయి. వివిధ కారణాల చేత 26 బేళ్లను తిరస్కరించారు. కిలో పొగాకు అత్యధిక ధర రూ.249, అత్యల్ప ధర రూ.160 పలికినట్లు వేలం నిర్వహణాధికారి అట్లూరి శ్రీనివాసరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో పొగాకు బోర్డు సిబ్బంది, రైతు ప్రతినిధులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల్లో తనిఖీ

ప్రజాశక్తి-కొనకనమిట్ల

అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు ఆట, పాటలతో కూడిన విద్యనందిస్తున్నట్లు పొదిలి సిడిపిఒ సుధాకర్ మారుతి తెలిపారు. కొనకనమిట్లలోని అంగన్‌వాడీ కేంద్రాలను శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సిడిపిఒ మాట్లాడుతూ బాలల బంగారు భవిష్యత్తుకు గ్రామస్తులు భాగస్వామ్యం కావాలని జనభగీరథ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వచ్చే నెల 1 నుంచి గర్భిణులు, బాలింతలకుల ఇంటి వద్ద రేషన్ సరుకులు అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ లక్ష్మీప్రసన్న, అంగన్‌వాడీలు తదితరులు పాల్గొన్నారు.

దళితుల సమావేశంతో రాజకీయ కాక

- చీరాలలో రాజకీయ కాక రేపిన సమావేశం
- దళితవాడల అభివృద్ధిపైనే ప్రధాన చర్చ
- వలస నేతలకు పట్టని అభివృద్ధి
- పునాది వర్గాల్లో పునరాలోచన
- మాజీ మంత్రి డాక్టర్ పాలేటి పట్ల సానుకూల స్పందన

ప్రజాశక్తి-చీరాల

ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ రాజకీయ సమీకరణలు మారుతున్నాయి. ఏ చిన్న పరిణామం జరిగినా అది రాజకీయంగా పెద్ద చర్చకు దారితీస్తోంది. తాజాగా చీరాల నియోజకవర్గంలోని దళితులు ఇటీవల నిర్వహించిన ఆత్మీయ సమావేశం ఇప్పుడు అలాంటి రాజకీయ చర్చకు కారణమైంది. సాంప్రదాయంగా కాంగ్రెస్‌తో, డాక్టర్ వైఎస్ఆర్ మరణానంతరం వైసిపితో అనుబంధంగా ఉన్న దళితుల ఆలోచనల్లో మార్పు కనిపించింది. రెండు దశాబ్దాలుగా చీరాల నుంచి ఎన్నికవుతున్న ప్రజాప్రతినిధులు దళితులను విస్మరించారని, వివక్షకు, అవమానాలకు గురిచేశారని చర్చించారు.

చీరాలలో దళితుల రాజకీయ నేపథ్యం..

సాధారణంగా చీరాలలో దళితులు, క్రైస్తవులు కాంగ్రెస్‌కు, ఇందిరమ్మకు అభిమానులు. చీరాల నియోజకవర్గ రాజకీయాల్లో దళితులది ప్రత్యేక స్థానం. ఎంత పెద్ద నాయకులైనా చీరాల రాజకీయాల్లో దళితుల ప్రాతినిధ్యం, ప్రాధాన్యత ఇవ్వకుండా ఏమీ చేయలేని పరిస్థితి. 45 వేలకుపైగా ఓటర్లు ఉన్న దళితులు, దళిత క్రైస్తవులు గత రెండు దశాబ్దాలుగా రాజకీయ ప్రాభవాన్ని కోల్పోతూ వచ్చారు. చీరాల రాజకీయాలను శాసించే స్థితి నుంచి అనుచరులుగా మారిన పరిస్థితి వచ్చింది. ఈ పరిస్థితులపై దళిత ప్రతినిధులు ఎఎంసి మాజీ ఛైర్మన్ డేటా జోసఫ్, దళిత నాయకులు దేవరపల్లి బాబురావు, బిసి నాయకులు ఊటుకూరి వెంకటేశ్వర్లు, ఎంఆర్‌పిఎస్ నాయకులు బుడంగుట్ల లక్ష్మీ నరసయ్య, యండ్రపాటి సామేలు తదితర దళిత నాయకులు వారి అభిప్రాయాలను చర్చించారు.

ప్రభావం తగ్గిందిలా..

రెండు దశాబ్దాలుగా చీరాలలో దళితులు వరుస దాడులకు, అణచివేతకు గురయ్యారు. చీరాలలో దళిత నేతలుగా గుర్తింపు పొందిన యాతం ఆనందరావు, సలగల దేవదానం వంటి నేతలు భౌతిక దాడులకు గురయ్యారు. యాతం ఆనందరావు వాడరేవులోని తన సొంత స్థలంలో నిర్మించుకున్న ఇంటిని నిబంధనల సాకుచూపి కూల్చేశారు. రాజకీయ ప్రాతినిధ్యంలోనూ దళితులు ప్రాధాన్యతను కోల్పోయారు. ప్రధాన పార్టీలకు పట్టణ అధ్యక్షులుగా అంతకు ముందు దళితులే ఉండేవాళ్లు. ప్రస్తుతం ఆ పరిస్థితి మారిపోయింది. వైసిపిని సొంత పార్టీగా భావించి అంకితమై పనిచేసిన దళిత నేతలు పార్టీ అధికారానికి వచ్చిన తర్వాత ఎలాంటి ప్రాధాన్యతను పొందలేకపోయారు. కనీసం నామినేటెడ్ పదవుల్లోనూ ఆశించిన స్థానం దళితులకు దక్కలేదు. ఇలా ఒక్కొక్క అంశాన్నీ సమావేశంలో దళిత నేతలు వ్యక్తం చేశారు.

వలస నేతలతో అభివృద్ధికి దూరంగా: కెవిపిఎస్ చీరాల పట్టణ అధ్యక్షులు లింగం జయరాజు

ఇతర ప్రాంతాల నుంచి చీరాలకు వచ్చిన నేతలు వ్యక్తిగతంగా తాము అభివృద్ధి చెందేందుకు చూపుతున్న శ్రద్ధ ప్రజల అభివృద్ధిపై చూపడంలేదని కెవిపిఎస్ చీరాల పట్టణ అధ్యక్షులు లింగం జయరాజు ఆరోపించారు. వారానికోసారి వచ్చిపోయే నేతలకు ఇక్కడి సమస్యలు అర్థం కావడం లేదన్నారు. ఇప్పటికీ అనేక దళిత కాలనీల్లో రోడ్లు లేవన్నారు.

దళితులు ఆలోచించాల్సిన సమయం వచ్చింది: ప్రజావేదిక రాష్ట్ర అధ్యక్షులు గుమ్మడి ఏసురత్నం

చీరాలలో అత్యధిక ఓటర్లుగా ఉన్న దళితులు, దళిత క్రైస్తవులు గత కొన్నేళ్లుగా రాజకీయంగా, సామాజికంగా వెనకబడ్డ పరిస్థితులపై ఆలోచించాల్సిన అవసరం ఉందని ప్రజావేదిక రాష్ట్ర అధ్యక్షులు గుమ్మడి ఏసురత్నం అన్నారు. మాజీ మంత్రి డాక్టర్ పాలేటి రామారావు శాసనసభ్యులుగా ఉన్న కాలంలో దళితుల నివాస ప్రాంతాలైన చర్చిరోడ్డు, శాంతినగర్, జయంతిపేట రోడ్లను సెంట్రల్ లైటింగ్‌తో అభివృద్ధి చేశారని అన్నారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్‌గా డేటా జోసఫ్‌ను నియమించి ఎఎంసి ఛైర్మన్ దళితులకు ఇవ్వాలనే ఆనవాయితీ ప్రారంభించారని గుర్తు చేశారు. ప్రస్తుతం ఇసుక, మద్యం, రేషన్ మాఫియాలే రాజ్యమేలుతున్నాయని ఆరోపించారు. ఇలాంటి పరిస్థితుల్లో అంబేద్కర్‌వాదిగా, చీరాల అభివృద్ధికి కృషి చేసిన మనందరితో కలిసిపోయే వ్యక్తి డాక్టర్ పాలేటి రామారావును రానున్న ఎన్నికల్లో బలపర్చాల్సిన అవసరం ఉందని అన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ప్రజా వేదిక రాష్ట్ర అధ్యక్షులు గుమ్మడి ఏసురత్నం (ఫైల్), రౌండ్ టేబుల్ సమావేశానికి హాజరైన దళిత, ప్రజా సంఘాల నేతలు (ఫైల్)

రికార్డు స్థాయిలో దిశ యాప్‌ల రిజిస్ట్రేషన్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

దిశ యాప్ గురించి ప్రజలకు విస్తృత అవగాహన కల్పించి వారి చరవాణిలో దిశ యాప్ డౌన్లోడ్ చేసుకొని రిజిస్టర్ చేసుకొనేందుకు జూన్ 14, 15 తేదీలలో రాష్ట్ర వ్యాప్తంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో దిశ యాప్ మెగా డ్రైవ్ నిర్వహించారు. అందులో భాగంగా జిల్లా ఎస్పీ ఆదేశాలతో బాపట్ల జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బంది, గ్రామ, వార్డు సచివాలయ మహిళా పోలీసులు సంయుక్తంగా వారి పరిధిలోని గ్రామాలు, బస్టాండ్, రైల్వేస్టేషన్, ముఖ్యమైన కూడళ్ళు, కాలేజీలు, స్కూల్లలో విద్యార్థులకు, ప్రజలకు దిశ యాప్ గురించి విస్తృత అవగాహన కల్పించి రికార్డ్ స్థాయిలో 25,926 మంది మొబైల్ ఫోన్లలో దిశ యాప్ డౌన్లోడ్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతు దిశ యాప్‌ను ప్రజలకు చేరువ చెయ్యడానికి రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన దిశ యాప్ మెగా డ్రైవ్‌లో బాపట్ల జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బంది, గ్రామ, వార్డు సచివాలయ మహిళా పోలీసులు విశేషంగా కృషిచేసి తీవ్రమైన ఎండను కూడా లెక్క చెయ్యకుండా నిరంతరం జిల్లా ప్రజలకు దిశ యాప్ గురించి అవగాహన కల్పించి రాష్ట్రంలోనే రికార్డ్ స్థాయిలో 25,926 మంది మొబైల్ ఫోన్లలో దిశ యాప్ డౌన్లోడ్ చేయించారన్నారు. రికార్డు స్థాయిలో దిశ యాప్‌లను డౌన్లోడ్ చేసి రాష్ట్రంలోనే బాపట్ల జిల్లా మెరుగైన స్థితిలో ఉంచిన సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు. ఎక్కువ సంఖ్యలో దిశ యాప్‌లు రిజిస్ట్రేషన్స్ చేసిన పోలీస్ అధికారులు, సిబ్బంది, వార్డు,గ్రామ సచివాలయ మహిళా పోలీస్ లను గుర్తించి వారికి ప్రశంసా పత్రాలు అందజేస్తామన్నారు. జిల్లా ఏర్పడినప్పటి నుండి ఇప్పటి వరకు 3,61,902 మంది మంది మొబైల్ ఫోన్లలో దిశ యాప్ డౌన్లోడ్ చేయడం జరిగిందని తెలిపారు. ఒంటరిగా ఆటోలు, క్యాబ్‌లలో ప్రయాణించే మహిళలకు దిశ యాప్ లోని ట్రాక్ మై ట్రావెల్ ఆప్షన్ ఎంతగానో ఉపయోగపడుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు.

18న హేతువాద అధ్యయన తరగతులు

ప్రజాశక్తి-బాపట్ల

మూఢనమ్మకాలను విడనాడి శాస్త్రీయ అవగాహన హేతువాద భావాలతోనే చైతన్యవంతమైన సమాజాభివృద్ధి సాధ్యమవుతుందని హేతువాద సంఘం బాపట్ల జిల్లా శాఖ అధ్యక్షులు కరణం రవీంద్రబాబు తెలిపారు. శుక్రవారం ఆయన బాపట్లలో విలేకరులతో మాట్లాడారు. ఈ నెల 18న ఆదివారం బాపట్ల ఎన్జీవో హోం లో జిల్లా స్థాయి హేతువాద అధ్యయన తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో సైన్స్ - హేతువాదం, భౌతిక వాస్తవిక వాదం - హేతువాద మానవవాదం, విశ్వతత్వం - పరిణామం, మతాలు- ఫండమెంటలిస్ట్ ధోరణులు, హేతువాద మానవ వాదాలు - జీవనతత్వం అంశాలపై భారత హేతువాద సంఘం, ఆంధ్రప్రదేశ్ హేతువాద సంఘం నాయకులు కుర్రా హనుమంతురావు, మేడూరి సత్యనారాయణ, గుమ్మా వీరన్న తదితరులు హాజరవుతారని ఆయన తెలిపారు. ఆసక్తిగలవారు అధ్యయన తరగతుల్లో పాల్గొనాలని ఆయన కోరారు. మరిన్ని వివరాలకు సెల్: 98662 04024లో సంప్రదించాలన్నారు.

జీతాల కోసం ఎదురు చూపులు

ప్రజాశక్తి-సంతమాగులూరు

మండలంలోని ఏల్చూరు గ్రామ సచివాలయ సిబ్బందికి, గ్రామ వాలంటీర్లకు మూడు నెలలుగా జీతాలు రావడం లేదు. దీంతో తాము తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో ఉన్న మూడు సచివాలయాలకు కలిపి 20 మంది సిబ్బంది పనిచేస్తున్నారు. అలాగే గ్రామ వాలంటీర్లు 53 మంది పనిచేస్తున్నారు. అయితే మూడు నెలల క్రితం గ్రామపంచాయతీ కార్యదర్శిగా పని చేసిన కొమ్మనబోయిన వెంకటేష్ అవినీతి ఆరోపణలు ఎదుర్కొనడంతో సస్పెన్షన్‌కు గురయ్యాడు. తర్వాత మండల పరిషత్ కార్యాలయం నుంచి సీనియర్ అసిస్టెంట్ నరసింహా రావు పంచాయతీ కార్యదర్శిగా కొద్ది రోజులు విధులు నిర్వహిస్తూ బదిలీ అయ్యాడు. దీంతో శాశ్వత పంచాయతీ కార్యదర్శి లేకపోవడం, కొన్ని టెక్నికల్ సమస్యల వల్ల సిబ్బంది జీతాల బిల్లులకు నోచుకోలేదు. ఈ విషయం ఇటీవల ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరించిన లక్ష్మీదేవి దృష్టికి సిబ్బంది తీసుకువెళ్లారు. త్వరలోనే కార్యదర్శిని నియమించి జీతాల సమస్య లేకుండా చూస్తానని ఆమె హామీ ఇచ్చినట్లు తెలిపారు.

విద్యా హక్కు చట్టం ద్వారా 266 మందికి సీట్లు

ప్రజాశక్తి-బాపట్ల రూరల్

విద్యా హక్కు చట్టం ద్వారా బాపట్ల మండలంలో 26 మంది విద్యార్థులకు ప్రైవేటు పాఠశాలల్లో ఉచితంగా సీట్లు దక్కాయని బాపట్ల విద్యాశాఖ అధికారి నిరంజన్ విలేకరులకు తెలిపారు. ఆయన కార్యాలయంలో విలేకరులకు విద్యాహక్కు చట్టానికి సంబంధించిన వివరాలను వెల్లడించారు. ఫేజ్-1లో వందమంది, ఫేజ్-2లో 33 మంది, ఫేజ్-3లో 133 మంది విద్యార్థులు సీట్లు దక్కించుకున్నారని తెలిపారు. ప్రభుత్వం కల్పించిన విద్యా హక్కు చట్టం ద్వారా వీరు ప్రైవేటు పాఠశాలల్లో విద్య అభ్యసిస్తారని అన్నారు. వీరికి అందించిన చెల్లింపులు ప్రభుత్వమే అందజేస్తుందని తెలిపారు. తల్లిదండ్రులకు విద్యాశాఖ ఆధ్వర్యంలో పూర్తి అవగాహన కల్పించి ఆర్థికంగా పేదరికంలో ఉన్న వర్గాల ప్రజలకు తమ సిబ్బంది తామే అవగాహన కల్పించామన్నారు.

జగనన్న విద్యాకానుక అందజేత

ప్రజాశక్తి-భట్టిప్రోలు

మండలంలోని పెదపులివర్రు గ్రామంలో గుత్తావారిపాలెం ఎంపిపి పాఠశాలలో శుక్రవారం విద్యార్థులకు జగనన్న విద్యాకానుకను ఎంపిపి డివి లలితకుమారి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న కానుకను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం పి లక్ష్మి, అంగన్‌వాడీ కార్యకర్తలు ఉన్నారు.

బిసిల భరోసా బాటను జయప్రదం చేయాలి

ప్రజాశక్తి-భట్టిప్రోలు

టిడిపి మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా ఈ నెల 19న చేపట్టనున్న బిసి భరోసా బాటను జయప్రదం చేయాలని ఆ పార్టీ మండల కన్వీనర్ వాకా శేషుబాబు కోరారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ 19వ తేదీన టిడిపి జాతీయ కార్యాలయంలో పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ప్రారంభిస్తారని, అదే రోజు అన్ని నియోజకవర్గాల్లో చేపట్టే భరోసా బాటలో పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. బిసిలను చైతన్యపర్చి, బిసి చట్టంపై వారికి పూర్తిస్థాయిలో అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి బిసి సెల్ రాష్ట్ర నాయకులు పులిమి దోలా శివకుమార్, దీపాల ప్రసాద్, బట్టు మల్లిఖార్జునరావు, రాయన ప్రసాదరావు తదితరులు ఉన్నారు.

జగనన్న 'సురక్ష'ను జయప్రదం చేయాలి: కలెక్టర్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

జగనన్న సురక్ష నిర్వహణపై అధికారులతో వీక్షణ సమావేశం నిర్వహిస్తున్న జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా

జగనన్న సురక్ష కార్యక్రమాన్ని జిల్లాలో జయప్రదం చేయాలని జిల్లా కలెక్టరు పి రంజిత్‌బాషా తెలిపారు. జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహణపై జిల్లా, డివిజన్, మండల స్థాయి అధికారులతో శుక్రవారం స్థానిక కలెక్టరేట్ నుంచి ఆయన వీక్షణ సమావేశం నిర్వహించారు. జగనన్న సురక్ష కార్యక్రమంపై విస్తృత ప్రచారం నిర్వహించాలని కలెక్టర్ చెప్పారు. ప్రభుత్వ సేవలు ప్రజలందరికీ అందించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని అన్నారు. సమగ్ర ప్రణాళికతో అధికారులు పనిచేస్తే మంచి ఫలితం లభిస్తుందని అన్నారు. ఇంటింటికీ వాలంటీర్లు వెళ్లాలని చెప్పారు. ఇందుకోసం మండల స్థాయిలో తహశీల్దారు, ఎంపిడివో ఒక బృందం గాను, ఈఓపిఆర్‌డి, ఉప తహశీల్దారు, ఆర్ఐ హోదాలో మరొకరితో కలిపి బృందంగా ఏర్పాటు చేయాలన్నారు. పట్టణ ప్రాంతాలలో మున్సిపల్ కమిషనర్, ఉపతహశీల్దారు బృందంలో ఉండేలా అధికారులు చూడాలన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ఈ నెల 23వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రారంభిస్తారని తెలిపారు. 24వ తేదీన జిల్లా వ్యాప్తంగా అధికారులు సచివాలయాల వద్ద శిబిరాలు ప్రారంభించాలని ఆదేశించారు. 19వ తేదీన గ్రామ సచివాలయాల ఉద్యోగులకు ప్రత్యేక శిక్షణ ఇవ్వాలన్నారు. మండల స్థాయిలో విధిగా రిజిస్ట్రేషన్ డెస్క్ ఏర్పాటు చేయాలన్నారు. ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని అవగాహన కల్పిస్తూ సిటిజన్ ఫ్రెండ్లీ కార్యక్రమం జరపాలన్నారు. గ్రామ సచివాలయాల వారీగా పౌరుల గృహాలను అధికారులు సందర్శించాలని జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా తెలిపారు. జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా ప్రజలకు కుల, ఆదాయ, కుటుంబ, జనన, మరణ, వివాహ ధ్రువీకరణ పత్రాలు అక్కడికక్కడే జారీ చేయాలన్నారు. ఆధార్ కార్డుల నవీకరణ ప్రక్రియతోపాటు సిసిఆర్‌సి కార్డులను కౌలు రైతులకు అందించాలన్నారు. నాలుగు వారాల్లో ప్రణాళికాబద్ధంగా అన్ని సచివాలయాల పరిధిలో కార్యక్రమాన్ని విధిగా జరపాలని అన్నారు. ఎప్పటికప్పుడు ఈ కార్యక్రమ వివరాలను ఆన్‌లైన్‌లో పొందుపరచాలన్నారు. కార్యక్రమాల నిర్వహణపై మండల స్థాయిలో సమగ్ర ప్రణాళిక నివేదికను శనివారం సాయంత్రానికి కలెక్టరేట్‌కు పంపాలన్నారు. కార్యక్రమాల నిర్వహణ, పర్యవేక్షణపై ప్రత్యేక బృందాలు పనిచేస్తాయన్నారు. ఆర్డీవోలు వారంలో నాలుగు శిబిరాలకు విధిగా హాజరు కావాలన్నారు. సచివాలయాల ఉద్యోగులు, వాలంటీర్లు క్షేత్రస్థాయిలో చిత్తశుద్ధితో పనిచేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలంటూ మార్గ నిర్దేశం చేశారు. సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ సిహెచ్ శ్రీధర్, డిఆర్ఓ కె లక్ష్మీశివజ్యోతి, ఆర్డీవోలు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

మార్కాపురం ఎమ్మెల్యేతో నాకు ప్రాణహాని

వైసిపి రాష్ట్ర నాయకులు పెద్దిరెడ్డి సూర్యప్రకాశ్‌రెడ్డి

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

మార్కాపురం నియోజకవర్గంలో బినామీ పేర్లతో 230 ఎకరాల భూములను కబ్జా చేశారని, ఆధారాలతో బయట పెట్టినందుకు ఎమ్మెల్యే కె.నాగార్జునరెడ్డి అనుయాయులు తన ఇంటిపై దాడి చేసి బెదిరిస్తున్నారని, ఆయనతో తనకు ప్రాణహాని ఉందని వైసిపి రాష్ట్ర నాయకులు పెద్దిరెడ్డి సూర్యప్రకాశ్‌రెడ్డి తెలిపారు. ఈ విషయమై కలెక్టర్, జిల్లా ఎస్‌పికి ఫిర్యాదు చేశామన్నారు. స్థానిక మంగమూరు రోడ్డులోని తన స్వగృహంలో శుక్రవారం జరిగిన పాత్రికేయుల సమావేశంలో పెద్దిరెడ్డి సూర్యప్రకాశ్‌రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే అసెంబ్లీలో చేసిన చట్టాలను నియోజకవర్గంలో ఉపయోగపడేలా చేయాలని, ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి తన పదవిని సొంత పెత్తనానికి, భూకబ్జాలకు వినియోగించారన్నారు. తహశీల్దార్ విద్యాసాగర్ మార్కాపురం మండలంలోని రాయవరం, ఇడుప్రోలు గ్రామాలలో ఒక్క

మాట్లాడుతున్న సూర్యప్రకాశ్‌రెడ్డి

నెలలో 700 ఫైళ్ళను ఆన్‌లైన్‌లో నమోదు చేశారన్నారు. ఈ విషయమై అప్పటి స్పెషల్ కలెక్టర్ సరళా వందనాన్ని విచారణ అధికారిగా నియమించారని, 600 ఫైళ్ళు సక్రమంగా ఉన్నాయని క్లీన్ చిట్ ఇచ్చారని, మిగిలిన 100 ఫైళ్ళపై ఎందుకు విచారణ జరగలేదని ప్రశ్నించారు. సుమారు 50 ఫైళ్లను మార్కాపురం ఎమ్మెల్యే కె.నాగార్జునరెడ్డి, ఆయన తమ్ముడు, కుటుంబ సభ్యులైన విఆర్‌ఒల ద్వారా 230 ఎకరాల భూములను బినామీ పేర్లతో కబ్జా చేశారన్నారు. ఈ విషయాన్ని ప్రశ్నించినందుకు ఎమ్మెల్యే నాగార్జున రెడ్డి తన అనుచరుల ద్వారా ఇంటిపై దాడి చేయించారని, చంపుతామని బెదిరిస్తున్నారన్నారు. ఇటువంటి బెదిరింపులకు తాను భయపడే ప్రసక్తే లేదన్నారు. ఎమ్మెల్యే నాగార్జునరెడ్డిపై సంయుక్త కలెక్టర్ కె.శ్రీనివాసులు ప్రాథమిక విచారణ చేయాలని, సిబిఐతో విచారణ చేయించాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే భూకబ్జా ఆరోపణలపై మార్కాపురం కోర్టు సెంటర్, ఒంగోలు చర్చి సెంటర్‌లో బహిరంగ చర్చకు సిద్ధమా అని ప్రశ్నించారు. ఆరోపణలు ఆధారాలతో నిరూపించలేకపోతే తాను రాష్ట్రంలో రాజకీయ సన్యాసం చేస్తామని తెలిపారు. ఆరోపణలు రుజువైతే ఎమ్మెల్యే నాగార్జున రెడ్డి రాజీనామా చేస్తారా.? అని ప్రశ్నించారు.

పోలీస్ సిబ్బంది సమస్యల పరిష్కారానికి కృషి

ఎస్‌పి మలికగర్గ్

ప్రజాశక్తి-ఒంగోలు

పోలీస్ సిబ్బంది సమస్యల పరిష్కారం కొరకు ఎల్లవేళలా కృషి చేస్తున్నట్లు జిల్లా ఎస్‌పి మలికాగర్గ్ తెలిపారు. జిల్లా పోలీస్ సిబ్బంది సంక్షేమానికి పెద్ద పీట వేస్తూ వారి సమస్యల పరిష్కరించటానికి శుక్రవారం జిల్లా ఎస్‌పి పోలీస్ కార్యాలయంలో పోలీస్ సంక్షేమ దివస్ (గ్రీవెన్స్ డే)ను నిర్వహించారు. జిల్లాలో వివిధ పోలీస్ స్టేషన్ మరియు విభాగాలలో విధులు నిర్వర్తిస్తున్న పోలీస్ అధికారులు, సిబ్బంది, హోమ్ గార్డ్స్ బదిలీలు, సస్పెండ్ నుండి రిలీవ్, మ్యూచువల్ ట్రాన్స్‌ఫర్స్, సీనియారిటీ జాబితా, వ్యక్తిగత, ఇతర సమస్యలపై సిబ్బంది జిల్లా ఎస్‌పికి విన్నవించారు. జిల్లా ఎస్‌పి స్వయంగా

వారి సమస్యలను విని, వాటికి సానుకూలంగా స్పందించి తగిన పరిష్కార మార్గం చూపుతానని భరోసా ఇచ్చారు. ప్రతి ఫిర్యాదును పరిశీలించి డిపిఒ సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్‌పి మలికగర్గ్ మాట్లాడుతూ విధినిర్వహణలో నిమగ్నమైన సిబ్బంది సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తూ వత్తిపరంగా, ఆరోగ్యపరంగా ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించటానికి ప్రతి శుక్రవారం పోలీస్ వెల్ఫేర్ డే కార్యక్రమంలో తమ సమస్యలను విన్నవించుకోవచ్చన్నారు. ప్రతి ఫిర్యాదుపై ప్రత్యేక పర్యవేక్షణలో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. సిబ్బంది సమస్యల పరిష్కారంపై ప్రత్యేక చర్యలు తీసుకొని, గ్రీవెన్స్ డే మరింత సమర్ధవంతంగా నిర్వహిస్తున్నామని ఎస్‌పి తెలిపారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) కె.నాగేశ్వరరావు, డిపిఒ ఎఒ యం.సులోచన, ఐసిసిఆర్ ఇన్స్పెక్టర్ ఓ.దుర్గా ప్రసాద్, ఆర్ఐలు శ్రీహరి రెడ్డి, హరిబాబు, ఎస్సై భవాని, డిపిఒ సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మోపిదేవి వెంకటరమణ

మెగా జాబ్‌మేళా

ప్రజాశక్తి-నగరం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ సిడాఫ్ ఉపాధి కల్పన వారి సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం ప్రభుత్వ ఆదేశాల మేరకు మెగా జాబ్ మేళాను స్థానిక శ్రీ వెలగపూడి రామకష్ణ కళాశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాజ్యసభ సభ్యుడు మోపిదేవి వెంకటరమణ రావు పాల్గొన్నారు. ఉదయం 10 గంటలకు రిబ్బన్ కట్ చేసి జాబ్ మేళాను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడమే ధ్యేయంగా ఇటువంటి జాబ్ మేళా ఏర్పాటు చేస్తున్నారని చెప్పారు. ప్రభుత్వ ప్రైవేటు సంస్థలను ప్రోత్సహించి స్కిల్ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో ఈ గొప్ప కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని అన్నారు. ఈ అవకాశాన్ని నిరుద్యోగులు సద్వినియోగపరచుకొని ఆర్ధికంగా మెరుగుపడాలని అన్నారు. కొత్త జిల్లాల ఏర్పాటు అనంతరం ప్రతి జిల్లాకు స్కిల్ డెవలప్మెంట్ కాలేజీలు, యూనివర్సిటీలు ఏర్పాటు చేసి యువతకు ఉద్యోగ కల్పన ధ్యేయంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ముందంజలో ఉందన్నారు. జిల్లా నైపుణ్యాధికారి సుధాకర్ మాట్లాడుతూ సంవత్సరం జాబ్ క్యాలెండర్‌ను అనుసరించి ఉన్నత అధికారులు ఆదేశాల మేరకు నిరుద్యోగ యువతకు ఉద్యోగ మేళా నిర్వహించి వారి నైపుణ్యం మేరకు ఉద్యోగ అవకాశాలు కలిపిస్తున్నట్లు తెలిపారు. 529 మంది పాల్గొనగా 141 మంది సెలెక్ట్ అయ్యారని, 79 మంది షార్ట్ లిస్ట్ లో వున్నారని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ అనగాని హరికష్ణ మాట్లాడుతూ 20కి పైగా బహుళజాతి కంపెనీలు మన కళాశాలలో మెగా జాబ్ మేళా నిర్వహించినందుకు కళాశాల యాజమాన్యం సంతోషాన్ని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నగరం యంపిపి చింతల శ్రీకష్ణయ్య, సర్పంచ్ ఇంకోల్లు రామకష్ణ కళాశాలప్లేస్మెంట్ ఆఫీసర్ జీ.హనుమంతరావు, ఏపిఎస్ఎస్డిఎస్ పిఓసి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

బొల్లిపల్లి వినూత్నను సత్కరిస్తున్న జి.రవికుమార్

బొల్లి వినూత్నకు ఘన సత్కారం

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

2022 సివిల్స్‌లో 462 ర్యాంక్ పొంది ఐఎఎస్ అర్హత సాధించిన ఒంగోలు నగరానికి చెందిన చదలవాడ పశు క్షేత్రం డిప్యూటీ డైరెక్టర్ బి.రవికుమార్ కుమార్తె బొల్లిపల్లి వినూత్నను శ్రీ హర్షిణి కళాశాల యాజమాన్యం ఘనంగా సత్కరించింది. శుక్రవారం కళాశాల ఆవరణలో జరిగిన కార్యక్రమంలో శ్రీ హర్షిణి విద్యా సంస్థల అధినేత జి.రవికుమార్ బి.వినూత్నను ఘనంగా సత్కరించి.. జ్ఞాపికను బహూకరించారు. అనంతరం శ్రీహర్షిణి డిగ్రీ కళాశాలలో సివిల్స్ కోచింగ్ తీసుకుంటున్న విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఐఎఎస్ పొందిన వినూత్న మాట్లాడుతూ సివిల్స్ కోసం అంకితభావంతో చదవాలన్నారు. సివిల్స్ ప్రిలిమ్స్, మెయిన్స్, ఇంటర్వ్యూలలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఒక మహిళా ఐఎఎస్ అధికారిగా ఇతర సమస్యలతో పాటు మహిళా సాధికారత, విద్య, పేదరిక నిర్మూలనకు మంచి ప్రాధాన్యత తెలియజేశారు. ఇటీవల పోలీస్ ఎంపికలలో విజయం సాధించిన శ్రీ హర్షిణి డిగ్రీ విద్యార్థులు సాయి, లీలా సాయి, ముఖేష్, పూజిత, సుభాషిణి, మాధవరావులకు జ్ఞాపికలు బహూకరించారు. అనంతరం శ్రీహర్షిణి కాలేజీ డైరక్టర్ రవి కుమార్ బొల్లిపల్లి వినూత్న, ఆమె తండ్రి బి.రవికుమార్‌ను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో శ్రీ హర్షిణి డిగ్రీ కాలేజీ ప్రిన్సిపల్ డి.ఆంజనేయులు, రాజు మాస్టార్, కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

పరిశీలిస్తున్న రైల్వే అధికారులు

రైల్వే అండర్ బ్రిడ్జి కోసం పరిశీలన

ప్రజాశక్తి-శింగరాయకొండ

మండలంలోని పాత సింగరాయకొండ అయ్యప్ప నగర్ వద్ద రైల్వే అండర్ బ్రిడ్జి కోసం శుక్రవారం ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి సూచన మేరకు రైల్వే అధికారులు పరిశీలించారు. అయ్యప్ప నగర వద్ద ఉన్న రైల్వే గేటును 3వ రైల్వే లైను నిర్మాణం చేసిన తర్వాత మూత వేయడం జరిగింది. గ్రామంలోకి వెళ్లాలంటే అయ్యప్ప నగర్ వాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికే సమస్యను అందరి దష్టికి తీసుకుపోవటంతో రైల్వే అధికారులు రైల్వే గేటును పరిశీలించారు. రైల్వే అడిషనల్ డివిజనల్ ఇంజనీర్ డి.జగదీష్ ఆధ్వర్యంలో ఎంపి మాగుంట కార్యాలయం ప్రతినిధులతో కలిసి పరిశీలించారు. అండర్ బ్రిడ్జి నిర్మాణం కోసం వచ్చిన సిఫార్సు మేరకు పరిశీలించడం జరిగిందని, రెండు కోట్ల రూపాయల వరకు ఈ బ్రిడ్జి నిర్మాణానికి ఖర్చయ్యే అవకాశాలు ఉన్నాయని, ఉన్నతాధికారులకు సమాచారం ఇచ్చి పరిశీలిస్తామన్నారు. ఈ అండర్ బ్రిడ్జి వ్యవహారంలో గ్రామపంచాయతీ తీర్మానం కూడా ఇవ్వాలని మండల స్థాయి అధికారులు తీర్మానం కూడా ఇవ్వాలని సూచించారు. వీరి వెంట వర్క్ఇన్స్పెక్టర్లు నాగరాజు, ఆర్ఐ సుజాత, పంచాయతీరాజ్ ఏఇ కోటా శ్రీహరి, సర్పంచి వల్లూరి రాజ్యలక్ష్మి, ఉపసర్పంచ్ నక్క బ్రహ్మేశ్వరరావు, వైసిపి నాయకులు యన్నాబత్తిన వెంకటేశ్వరరావు, షేక్.నాసిర్, గాలి బుజ్జి, చిమట సుధాకర్, టిడిపి కొండేపి నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు మించల బ్రహ్మయ్య తదితరులు ఉన్నారు.

ఐసెట్ ఫలితాలలో 'శ్రీ హర్షిణి' ప్రభంజనం

ప్రజాశక్తి-అద్దంకి

తిలక్ దత్త

2023 ఏపీ ఐసెట్ ఫలితాలలో పట్టణంలోని శ్రీహర్షిణి డిగ్రీ కాలేజీ విద్యార్థులు సత్తా చాటారు. ఈ కాలేజీలో బిఎస్‌ఇ ఫైనల్ ఇయర్ చదువుతున్న విద్యార్థులు వావిలాల తిలక్ దత్త (పౌరోహిత్యం చేసి కుటుంబాన్ని పోషిస్తూ) రాష్ట్ర స్థాయిలో 68వ ర్యాంక్, జిల్లా స్థాయిలో 1వ ర్యాంక్‌ను సాధించగా, గార్లపాటి దుర్గా నేహా రాష్ట్ర స్థాయిలో 376వ ర్యాంక్‌ను సాధించారు. ఇరువురు పట్టణానికి చెందినవారే. వీరిని శ్రీ హర్షిణి విద్యాసంస్థల అధినేత గోరంట్ల రవికుమార్ అభినందించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ పోపూరి నరసింహారావు మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో ఇంత మంచి ర్యాంక్‌లు సాధించి.. కాలేజీకి, తల్లిదండ్రులకు మంచిపేరు తెచ్చినందుకు వీరిద్దరినీ అలాగే వీరికి ర్యాంక్‌లు తెప్పించేందుకు ఉత్తమ విద్యను అందించి కృషి చేసిన అధ్యాపకులకు అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో కళాశాల సీనియర్ లెక్చరర్ జ్యోతి రమేష్‌బాబు, సుబ్రహ్మణ్యం, శ్రీదేవి, సాహిదా బేగం, ఓంకార్ తదితరులు పాల్గొన్నారు.

'ఉపాధి' పనుల తనిఖీ

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పనులు ముమ్మరంగా సాగుతున్నాయని ఐటిడిఏ ఉపాధి హామీ పథకం ఏపీవో కె నాగేశ్వరరావు తెలిపారు. శుక్రవారం ఆయన మండలంలోని దట్టమైన నల్లమల అటవీ ప్రాంతంలో గల పాలుట్ల పంచాయితీలో జరుగుతున్న ఉపాధి పనులను తనిఖీ చేశారు. కూలీలతో మాట్లాడారు. వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సంధర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ ఎవరైనా ఉపాధి పనికి హాజరు కానీ వారికి మస్టర్లు వేసి అవకతవకలకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం క్షేత్ర సహాయకులతో సమావేశం నిర్వహించారు. పని ప్రదేశాలు, మస్టర్లు, కూలీల వివరాలు, హాజరు పట్టిక ఇతరత్రా అంశాలపై చర్చించారు.

పరామర్శిస్తున్న దామచర్ల జనార్ధన్

దామచర్ల జనార్ధన్ పరామర్శ

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

అనారోగ్య కారణాలతో వివిధ ఆసుపత్రులలో చికిత్స పొంది విశ్రాంతి తీసుకుంటున్న, ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారిని మాజీ ఎమ్మెల్యే, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్ధన్‌రావు శుక్రవారం పరామర్శించారు. తొలుత 47వ డివిజన్‌లో డాక్టర్ దుక్కి బాలసుబ్రమణ్యంను వారి స్వగృహంలో పరామర్శించి.. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. నగరంలోని ప్రకాశం హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న వి.సందీప్‌ని పరామర్శించి.. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. 36వ డివిజన్‌లో మద్రిపూడి మండలానికి చెందిన టిడిపి సీనియర్ నాయకులు యర్రమోతు వెంకటేశ్వర్లుని పరామర్శించారు. 37వ డివిజన్‌లో పంగులూరి ప్రసాద్ రావుని పరామర్శించి త్వరగా కోలుకోవాలని దామచర్ల ఆకాంక్షించారు. కార్యక్రమంలో టిడిపి ఒంగోలు నగర అధ్యక్షులు కొఠారి నాగేశ్వరరావు, పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

18న నాగినేని పౌరాణిక రంగస్థల ప్రదర్శన

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

బహుముఖ ప్రజ్ఞాశాలి శ్రీ నాగినేని నరసింహారావు 12వ వర్ధంతిని పురస్కరించుకొని పౌరాణిక రంగస్థల ప్రదర్శనల కరపత్రాన్ని ట్రాఫిక్ డిఎస్‌పి విక్రమ్ శ్రీనివాస రావు శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు మిడసల మల్లికార్జునరావు, కనుమాల రాఘవులు మాట్లాడుతూ 18వ తేదీ ఆదివారం సాయంత్రం 6 గంటలకు సివిఎన్ రీడింగ్ కళా ప్రాంగణంలో శ్రీ నాగినేని నరసింహారావు వర్ధంతి సభ కార్యక్రమం, అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయన్నారు. కరపత్ర ఆవిష్కరణ లో శ్రీకష్ణదేవరాయ సాహిత్య సాంస్కృతిక సేవ సమితి అధ్యక్షులు కుర్రా ప్రసాద్ బాబు, అసోసియేషన్ ప్రతినిధులు చిడితోటి బాబురావు, కొప్పోలు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

'మాదిగలకు ద్రోహం చేసిన చంద్రబాబు'

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

రాష్ట్రంలో మాదిగలకు చంద్రబాబు నాయుడు ద్రోహం చేశారని రాష్ట్ర మాదిగ కార్పొరేషన్ ఛైర్మన్ కొమ్మూరి కనకారావు తెలిపారు. స్థానిక వైసిపి జిల్లా కార్యాలయంలో శుక్రవారం జరిగిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 40 సంవత్సరాల అనుభవం, 14సంవత్సరాల ముఖ్యమంత్రి అని గొప్పలు చెప్పుకునే చంద్రబాబు ఎన్నికలకు ముందు మాల, మాదిగల ఆత్మీయ సమావేశాలు జరపడం విడ్డూరంగా ఉందన్నారు. సిఎం జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఇప్పటి వరకూ ఇచ్చిన సంక్షేమ పథకాల్లో ఖర్చు పెట్టిన రెండు లక్షల అరవై వేల కోట్ల రూపాయల నిధులలో పథకం అందని అర్హులైన మాల, మాదిగ కుటుంబాలను చూపిస్తారా? అని ప్రశ్నించారు. సంక్షేమపథకాలు, సామాజిక న్యాయం ఎవరి ప్రభుత్వంలో జరిగిందో బహిరంగ చర్చకు తాము సిద్ధం, మీరు సిద్ధమా అని సవాల్ విసిరారు. టిడిపిలో ఉన్న దళిత నాయకులు ఇప్పటి కైనా మోసకారి చంద్రబాబు నాయుడుని వీడి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలోకి రావాలని ఆహ్వానించారు.